సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
బుధవారం 27 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 240
పేజీలు: 08 | వెల: రూ.2:00



పాఠకులకు, ప్రకటనకర్తలకు , శ్రేయోభిలాషులకు

వినాయక చవితి శుభాకాంక్షలు

నేడు వినాయక చవితి సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు(గురువారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం.



## గవర్నర్లకు విచక్షణాధికారం

ఆర్థిక బిల్లులును కూడా అడ్డుకోవచ్చు
ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం

న్యూఢిల్లీ,ఆగస్ట్26(సాక్ష్యం): గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత

మిగతా 2 లో..



## ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం
వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు
గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ

గాంధీనగర్,ఆగస్ట్26(సాక్ష్యం): భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ర్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు

మిగతా 2 లో..

## సాదాబైనామాల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం

- సాదాబైనామాల క్రమబద్ధీకరణకు గ్రీన్‌సిగ్నల్
- 2020 నాటి మధ్యంతర ఉత్తర్వులపై స్టే ఎత్తేవేత
- అనుమతిస్తూ కేసు విచారణను ముగించిన హైకోర్టు
- చట్టంలో అవకాశం లేకుండా క్రమబద్ధీకరణ ఎలా?
- పిటిషనర్ ను ప్రశ్నించిన తెలంగాణ హైకోర్టు



హైదరాబాద్,ఆగస్ట్26 : సాదాబైనామాల క్రమబద్ధీకరణకు తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. క్రమబద్ధీకరణ కోసం 2020 అక్టోబర్ లో ప్రభుత్వం జారీ చేసిన జీఓను సవాల్ చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై విచారణను ముగించింది. 2020 నవంబర్‌లో నిర్మల్‌కు చెందిన షిండే దేవిదాసు అనే వ్యక్తి ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. సాదాబైనామాను ఆధారంగా చేసుకొని క్రమబద్ధీకరణ చేయడం చట్టవిరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది నరేశ్ రెడ్డి కోర్టులో వాదించారు.దీంతో హైకోర్టు సాదాబైనామాల క్రమబద్ధీకరణపై స్టే విధిస్తూ 2020 నవంబర్ 11న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. చట్టంలో అవకాశం లేకుండా ఎలా క్రమబద్ధీకరిస్తారని ప్రశ్నించింది. ఈ నెల 19వ తేదీన జరిగిన విచారణ సందర్భంగా ప్రభుత్వం మధ్యంతర పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు విధించిన స్టేను ఎత్తివేయాలని కోరింది. భూభారతి అనే కొత్తం చట్టం అమల్లోకి తీసుకొచ్చామని ఇందులో సాదాబైనామాల క్రమబద్ధీకరణ కోసం తగిన

మిగతా 3 లో..

# సభలో వాడివేడి తప్పదా?

30 నుంచి తెలంగాణ అసెంబ్లీ

## సమావేశాలు

- ఈ నెల 29న మంత్రివర్గ భేటీ నిర్వహించే చాన్స్
- ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటన
- డిప్యూటీ స్పీకర్‌ను ఎంపిక చేసే అవకాశం
- జస్టిన్ పీసీ ఘోష్ కమిషన్‌పై చర్చ
- కాళేశ్వరం నివేదికపై కీలక చర్చ!
- ఈ సమావేశాలు వాడీ వేడిగా జరిగే చాన్స్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వాడీవేడిగా చర్చలు!
- హామిల అమలుపై నిలదీయనున్న బీఆర్ఎస్
- బీజేపీ సైతం సమస్యలపై పోరాటానికి సై..
- దొంగ ఓట్ల అంశంపై కాంగ్రెస్ ఎదురుదాడికి సిద్ధం
- బీజేపీ ఇరుకున పెట్టాలని పీసీసీ అధ్యక్షుడు ప్లాన్
- యూరియా కొరతపై చర్చకు ప్రతిపక్షాలు రెడీ
- రైతులు పడే కష్టాలపై చర్చించే అవకాశం



హైదరాబాద్,ఆగస్ట్26 : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు- నిర్వహించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈ సమావేశాల్లో రీసెంట్ గా మృతి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కు శాసన సభ నివాళులు అర్పించనుంది.

మిగతా 2 లో..

## స్థానిక ఎన్నికలపై కసరత్తు

ఓటర్ల జాబితా విడుదలకు ఈసీ నోటిఫికేషన్

28లోపు ముసాయిదా జాబితా ప్రకటన



హైదరాబాద్,ఆగస్ట్26: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళ వారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం

మిగతా 2 లో..

## బీహార్ లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు



పాట్నా,ఆగస్ట్26(సాక్ష్యం): బీహార్ లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంక గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు

మిగతా 2 లో..

## భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

నేటి నుంచే అమల్లోకిరానున్న ట్రంప్ ఆదేశాలు
సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ



వాషింగ్టన్,ఆగస్ట్26(సాక్ష్యం): భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారీఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారీఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా

మిగతా 2 లో..

## ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

హత్యాచార నిందితుడికి 51ఏళ్ల జైలుశిక్ష

నల్గొండ, ఆగస్ట్26(సాక్ష్యం): బాలికపై అత్యాచారం కేసులో నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి తీర్పు వెలువరించారు. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై 2021లో తిప్పర్తి పీఎస్‌లో

మిగతా 3 లో..

## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

- ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు
- ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
- మాది నిజంగానే దేవుళ్ల పార్టీ
- పిసిసి చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్



కరీంనగర్,ఆగస్ట్26(సాక్ష్యం): కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు.

మిగతా 3 లో..

## సీఎం రేవంత్ రెడ్డిది బజారు భాష

- ప్రజలను మభ్య పెట్టేదుకు ఎత్తులు
- ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని గుర్తించాలి
- మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు మధుసూధనాచారి, జోగు




హైదరాబాద్,ఆగస్ట్26(సాక్ష్యం): సీఎం రేవంత్ రెడ్డి బజారు భాషను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి అన్నారు. మంగళవారం తెలంగాణభవన్ లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. ఫామ్‌హౌజ్‌లో మానవ మృగాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం తీవ్రమైన విషయమన్నారు. కేసీఆర్‌కు, తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని మధుసూదనాచారి డిమాండ్ చేశారు. అహింస పద్ధతుల్లో తెలంగాణ తెచ్చిన మరో గాంధీ కేసీఆర్ అని అన్నారు. మృగత్వానికి ప్రతిరూపాలు కాంగ్రెస్ పాలకులే అని చెప్పారు. ఎమర్జెన్సీ పెట్టి ప్రజలతో హాహాకారాలు చేయించిన ఇందిరాగాంధీ మృగత్వానికి ప్రతీక అన్నారు. నాడు ఢిల్లీలో టర్క్ మెన్

మిగతా 2 లో..

## కాశ్మీర్‌లో మరోమారు భారీ వర్షాలు

- క్లౌడ్ బరస్ట్‌తో నలుగురు మృతి
- హిమాచల్‌లో మళ్లీ భారీ వర్షాలు
- ప్రమాదస్థాయిలో బియాస్ నది ప్రవాహం



శ్రీనగర్,ఆగస్ట్26(సాక్ష్యం): జమ్మూకశ్మీర్ ను భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. స్థానికంగా ఆకస్మిక వరదలు విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే డోడా జిల్లాలో క్లౌడ్‌బరస్ట్ కారణంగా నలుగురు మృతి చెందారు. కరువా, కిశ్త్‌వాడ్‌లోనూ ఇటువంటి

మిగతా 3 లో..

# సంపాదకీయం

## ప్రకృతి ప్రేమే.. వినాయక పూజ !

భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలబాత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి.ఉండ్రాళ్ల నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఆ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున ప్రత్యేకంగా వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువులోనే పూజించిన పత్రిపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగ పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయోగిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుంది పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఆ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైనాలుగు గంటలపాటు తమలో ఉన్న ఔషధగుణాలు ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది.ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణానాన్ని దెబ్బతీయకుండా చేస్తే అంతకు మించిన పర్యావరణపరిరక్షణ మరోటి ఉండదు.

# స్థానిక ఎన్నికలపై కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మద్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ-జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ-. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణ చేస్తారని తెలిపింది. గడువు ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదంటూ కొంతకాలంగా క్రితం పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2024 జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగిసింది. దీంతో ఏడాదిన్నరగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు తీర్పు వెలువరించింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు.. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందింది. అయితే దీనిపై కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళుతుందనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది.

# సీఎం రేవంత్ రెడ్డిది బజారు భాష

మొదటిపేజీ తరువాయి..

గేట్ దగ్గర వెలాది పేదల ఇండ్లు కూల్చిన మృగత్వం కాంగ్రెస్ పార్టీ సొంతమని విమర్శించారు. 1969 ఉద్యమంలో వందలాది మందిని పొట్టన పెట్టు-కున్న మృగత్వం కాంగ్రెస్ పార్టీదేనని, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మృగత్వం ఆనవాళ్లను వంట పట్టించుకున్నారని మధుసూదనాచారి విమర్శించారు. హామీలను నెరవేర్చడం చేతగాకనే సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి భాష మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణను సువర్ణ తెలంగాణగా మార్చిన కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. తెలంగాణలో ప్రధాన సమస్యలన్నింటిని కేసీఆర్ పరిష్కరించారని అన్నారు. సీఎం రేవంత్‌కు అధికారంతో ఒళ్ళు కొవ్వెక్కిందని మధుసూదనాచారి ఆగ్రహం వ్యక్తంచేశారు. అందుకే బలుపు మాటలు మాట్లాడు తున్నారని విమర్శించారు. సీఎం మాటలకు విశ్వసనీయత లేదని అన్నారు. అది నోరా.. మోరా..? అని మండిపడ్డారు. యూరియా ఇవ్వని అసమర్థుడు రేవంత్ రెడ్డి అని చెప్పారు. గతంలో ఏ కాంగ్రెస్ సీఎం ఇంత నీచమైన భాష మాట్లాడలేదన్నారు. రేవంత్ రెడ్డి ఓయూను స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ-లు చేస్తాననడం హాస్యాస్పదమన్నారు. ప్రజలను క్షోభ పెడుతూ రేవంత్ మాయమాటలు చెబుతున్నారని మధుసూదనాచారి మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వంద సీట్లు-గెలుస్తామంటున్నాడని, ముందుగా పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలి సవాల్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే సీఎం రేవంత్ రెడ్డికి రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు. ప్రగతి భవన్ కంచెలు తీశామని చెబుతూ ఓయూలో కంచెలు ఎందుకు ఏర్పాటు చేశావని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సీఎం పోస్టుకు గౌరవం పెంచేలా మాట్లాడాలని, పిచ్చి వాగుడు వాగితే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవర్తన ఏమాత్రం బాగలేదని బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. రేవంత్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా కాళేశ్వరం పాట పాడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థుల దగ్గరకు వెళ్లి కూడా కేసీఆర్ గురించి మాట్లాడుతున్నారని, నిత్యం కేసీఆర్‌ను తలుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ప్రవర్తన వల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటు-ందని జోగు రామన్న మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో కట్టిన భవనాలకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారని, ఆయన కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ ఏమీ లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా విఫలమయ్యారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

# సభలో వాడివేడి తప్పదా?



మొదటిపేజీ తరువాయి..

దీనికి పార్టీలకు అతీతంగా అందరు హాజరై ఆయన మృతికి సంతాప సూచకంగా మొదటి రోజు సంతాప తీర్మాణం అసెంబ్లీ చేయనుంది. ఈ సమావేశాల్లోనే శాసనసభ డిప్యూటీ స్పీకర్ ను ఎంపిక చేయనున్నారు. మరోవైపు కాళేశ్వరం నివేదికను శాసన సభలో ప్రవేశ పెట్టనున్నారు. తాజాగా ఈ సమావేశాలు వాడీ వేడిగా జరగనున్నాయి. ముఖ్యంగా కాళేశ్వరం నివేదిక పై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వాడీవేడిగా చర్చ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను త్వరలో తెలంగాణ శాసన సభలో ప్రవేశపెడతామని ఆగస్టు 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆరోజు కేబినెట్ భేటి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, అసెంబ్లీలో చర్చించిన తరువాతే రిపోర్టుపై తుది నిర్ణయం ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శాసన సభలో చర్చ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవాలని నిర్ణయిస్తామన్న సీఎం జస్టిస్ ఘోష్ కమిషన్ సూచనల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. అసెంబ్లీలో చర్చల సారాంశం ప్రకారం భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్న ఆయన జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికలోని సలహాలు, సూచనలను ప్రభుత్వం కచ్చితంగా పాటిస్తుందని కుండబద్దలుకొట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను శాసన సభలో పెట్టి చర్చించిన తరువాత చర్యలు మొదలుపెడతారా? లేదంటే చర్యలు ప్రారంభించి దానికి సంబంధించి అసెంబ్లీలో చర్చిస్తారా? అని ఆగస్టు 22న హైకోర్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు దాఖలు చేసిన పిటిషన్‌లపై విచారణలో ఇదే కీలకమని, దీనిపై ఈ స్పష్టత లేకుండా తామేమీ చెప్పజాలమని స్పష్టం చేసింది. రాష్ట్రంలో రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై అధికార, ప్రతిపక్ష నాయకులు వాదోపవాదనలో చేసుకుంటున్నారు. యూరియా కోసం రైతులు పడే కష్టాల గురించి అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉంది. ఇటీవల కురిసిన జోరు వర్షాలకు సాగుపనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అంతకుముందే నాటేసుకున్న రైతులు ఎరువు కోసం దుకాణాల వద్ద ఎదురుచూస్తున్నారు. అరకొరగా వస్తున్న యూరియా పూర్తిస్థాయిలో అందడం లేదని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో కురిసిన, కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు సైతం నష్టాల పాలయ్యారు. వర్షాకాలంలో ప్రభుత్వం చేపట్టాల్సిన సహాయక చర్యలపై చర్చించే అవకాశం ఉంది. ఈ మధ్య మార్వాడీ గోబ్యాక్ అంటూ కొత్త నినాదం పై బీజేపీ శాసనసభలో లేవనెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తాను చెప్పిన హామిలను పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడంతో ప్రజల దృష్టిని మరల్చిందుకే ఈ నినాదాన్ని కావాలనే ఆ పార్టీ క్రియేట్ చేసిందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. గతంలో నాగార్జునకు ఎన్ కన్వెన్షన్ కూల్చివేత, మంత్రి సురేఖ .. సమంత, కేటీఆర్ వ్యవహారాన్ని కావాలనే క్రియేట్ చేసి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని కమలం పార్టీ నేతలు అంటున్నారు. మరోవైపు పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్.. బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లు వల్లే గెలిచారని ఆరోపణల నేపథ్యంలో శాసనసభలో అధికార పార్టీని బీజేపీ ఇరుకున పెట్టే అవకాశాలున్నాయి. మరి ఈ సమావేశాల్లో ప్రతిపక్షాలకు కాంగ్రెస్ పార్టీ మాట్లాడే అవకాశం ఇస్తుందా అనేది చూడాలి.

# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర


మొదటిపేజీ తరువాయి..

విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ..బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.

# భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

మొదటిపేజీ తరువాయి..

అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ-విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు.భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటు-ందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, -టె-క్స్-టైల్స్, దుస్తులు, ఎంఎస్‌ఎంఇ రంగాలపై కొంత ప్రభావం



ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు-ను 100 బేసిస్ పాయింట్లు- తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్దే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు.

# గవర్నర్లకు విచక్షణాధికారం

మొదటిపేజీ తరువాయి..

సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

# ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

మొదటిపేజీ తరువాయి..

భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో పాల్గొన్నారు. భారత్ స్వాలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తోషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷బిర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500



కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు-వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు-తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు-చెప్పారు.

## ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

మొదటిపేజీ తరువాయి..

మహ్మద్ ఖయ్యూమ్ అనే వ్యక్తిపై పోక్సో కేసు నమోదైంది. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగగా.. తాజాగా తీర్పు వెల్లడైంది. అంతేకాదు.. 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాధారాలను తిప్పర్తి ఎస్ఐ శంకర్ దాఖలు చేశారు. జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో ఇది రెండోసారి. బాలికను అత్యాచారం చంపేసిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2013లో ఈ ఘటన జరిగింది. నల్గొండ హైదర్ఖాన్ గూడలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏండ్ల బాలికపై మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. రేప్ చేసిన విషయం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో బాలిక మెడకు చున్నీ బిగించి హత్య చేశాడు. తర్వాత డెడ్ బాడీని డ్రైనేజీలో పడేశాడు. ఈ ఘటన 2013, ఏప్రిల్ 28న జరిగింది. బాలిక కనిపించకపోవడంతో పేరెంట్స్ నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాక విచారించిన పోలీసులు.. 2015లో చార్జిషీట్ దాఖలు చేశారు. పదేండ్ల పాటు- సుదీర్ఘ వాదనలు, వాయిదాలు కొనసాగాయి. నిందితుడు ముక్రంను పోక్సో కోర్టు దోషిగా తేల్చింది. దీంతో నిందితుడు ముక్రంకు ఉరిశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఇన్ ఛార్జి జడ్జి జస్టిస్ రోజా రమణి తీర్పు వెలువరించారు. దీంతో పాటు- రూ.1.10 లక్షల జరిమానా విధించారు. బాలిక ఫ్యామిలీకి రూ.10 లక్షలు పరిహారం అందించాలని తీర్పులో పేర్కొన్నారు.

# కాశ్మీర్‌లో మరోమారు భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

విపత్తులు సంభవించాయి. జమ్మూ రీజియన్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. కరువా, సాంబా, డోడా, జమ్మూ, రాంబన్, కిశ్త్వాడ్ జిల్లాల పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విపత్కర వాతావరణ పరిస్థితుల ప్రతికూలత దృష్ట్యా జమ్మూ డివిజన్‌లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు- పాఠశాలలను మూసివేశారు. కొండచరియలు విరిగిపడుతుండటంతో ముందుజాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారి వెంబడి రాకపోకలను నిలిపివేశారు. దోదాలోని కీలకమైన రోడ్డు కొట్టు-కుపోయింది. తావి నది పొంగి పొర్లుతోంది. పలు నదులు నార్త్ కశ్మీర్‌లో ఓ మోస్తరు వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లో పలు నదుల్లో నీటిమట్టం పెరుగుతుండటంతో ప్రభుత్వ యంత్రాంగం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. హెల్ప్‌లైన్ మెంబర్లను జారీ చేసింది. హిమాచల్ ప్రదేశ్ పై మళ్లీ ప్రకృతి తన ప్రకోపాన్ని చూపించింది. తీవ్ర స్థాయి వర్షాల వల్ల





కారణంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. భారీ వర్షాలకుతోడు రాంబన్ జిల్లాలోని చందర్‌కోట్, కేలా మోర్, బ్యాటరీ చెష్మా వద్ద కొండచరియలు విరిగిపడటంతో.. ముందు జాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను నిలిపేశారు. వరదల ధాటికి కిశ్త్వాడ్, డొడా, రాజౌరీ జిల్లాల్లో పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. చీనాబ్, తావి, రావి తదితర నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఈ నెల 27వరకు క్లౌడ్ బరస్ట్‌లు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ముప్పు పొంచి ఉన్న ప్రాంతాల్లో సహాయక బృందాలను అప్రమత్తం చేసినట్లు- తెలిపారు. జమ్మూకశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంగలు పొంగుతున్నాయి. తావి, రావి వంటి ప్రధాన నదులు ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. దోడా జిల్లాలో మంగళవారం నాడు మెరుపు వరదల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పదికి పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి. జమ్మూలోని కథువా, సాంబ, దోడా, జమ్మూ, రాంబాన్, కిష్త్వార్ జిల్లాలతో సహా పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. వాతావరణ ఇప్పటికే ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నట్టు- అధికారులు తెలిపారు. జమ్మూ ప్రాంతంలో ఫ్లడ్ అలర్ట్ ప్రకటించారు. ప్రజలు నదీ ప్రవాహలు, కొండచరియలు విరిగిపడే ప్రదేశాలకు దూరంగా ఉండాలని సూచించారు. కాగా, కథువా జిల్లాలో గత 24 గంటల్లో అత్యధికంగా 155.6



మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దోడాలోని బదెర్వాహ్ 99.9 మి.మీ., జమ్మూలో 81.5 మి.మీ., కాత్రాలో 68.9 మి.మీ. వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది. ఎత్తైన ప్రాంతాల్లో క్రౌడ్‌బరస్ట్‌లు, మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కశ్మీర్‌లోని సదరన్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతుండగా, జీలం నదిలో ప్రవాహం పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి ఫ్లడ్ అలర్ట్ ప్రకటించలేదు. సెంట్రల్ కశ్మీర్‌లో చెదురుమదురు వర్షాలు పడుతుండగా, కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వరదల వల్ల కిరాట్పూర్-మనాలీ జాతీయ హైవేపై నష్టం జరిగింది. దీంతో మండీ, మనాలీ లో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల .. బియాస్ నది ఉప్పొంగుతున్నది. దాని ఉప నదులు కూడా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో అత్యవసర సహాయక చర్యలు చేపడుతున్నారు. జాతీయ రహదారి పలు ప్రదేశాల్లో బ్లాక్ అయ్యింది. మనాలీ సమీపంలో ఉన్న బిందు ధంక్ వద్ద బియాస్ నది వరద నీటికి జాతీయ హైవే కొట్టుకుపోయింది. దీంతో మనాలి పర్యాటక కేంద్రానికి రాకపోకలు తెగిపోయాయి. మనాలీలో నది సమీపంలో ఉన్న ఓ హోటల్.. ఆ వరదలో కొట్టుకుపోయింది. మండి, కులు ప్రాంతాల్లో డేంజర్ మార్క్ దాటి నది ప్రవహిస్తున్నది. లోతట్టు- ప్రాంతాల్లో జీవిస్తున్న వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. బహంగ్, అలూ గ్రౌండ్ ప్రాంతాల నుంచి జనాలను తరలిస్తున్నారు. మరో 24 గంటల పాటు- నది సమీపానికి వెళ్లవద్దు అని పర్యాటకులకు అధికారులు హెచ్చరిక చేశారు.

## వైష్ణోదేవి యాత్ర నిలిపివేత

జమ్మూ,ఆగస్ట్26(సాక్ష్యం): భారీ వర్షాలు మాతా వైష్ణోదేవి యాత్రకు ఆటంకంగా నిలిచాయి. సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వైష్ణోదేవి యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. తొలుత తీవ్రమైన వర్షపాతం కారణంగా హిమకోటి మార్గాన్ని మూసివేశారని, వాతావరణ పరిస్థితిలో మార్పులేకపోవడంతో కొద్ది గంటల సేపు యాత్రను సస్పెండ్ చేయాలని శ్రీమాతా వైష్ణోదేవి ఆలయ బోర్డు నిర్ణయించిందని అధికారులు తెలిపారు. జమ్ముకశ్మీర్ రాష్ట్రంపై వరుణుడు ప్రతాపం చూపిస్తున్నాడు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్రంగా కష్టాలు పడుతున్నారు. మంగళవారం కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడు తున్నాయి. ప్రసిద్ధ వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గంలోనూ కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా.. 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న రెస్కూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గాన్ని మూసివేశారు.


**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**

అల్వాల్ బ్రాంచ్-0623, ప్లాట్ నం: 25, మెయిన్ రోడ్, అల్వాల్, సికింద్రాబాద్ 500 010
Ph:040-23458839/40, E Mail:iob0623@iob.in

తేది: 04.08.2025

**శ్రీరాములు ప్రసన్న కుమారి** ఇంటి నంబర్: 5-172/2d, గ్రౌండ్ ఫ్లోర్ ప్రసన్న కుమారి బిల్డింగ్ లక్ష్మి నగర్ కాలనీ గుండ్లపోచంపల్లి రైల్వే స్టేషన్ దగ్గర, తెలంగాణ - 500100.

**సర్/మేడమ్,**

**ఎన్‌పిఏ అకౌంట్ :** శ్రీమతి శ్రీరాములు ప్రసన్నకుమారి పేరుతో 062303453000021 నంబర్ కలిగిన ఆస్తి రుణ ఖాతా

**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) కింద ప్రీ-సేల్ నోటీసు జారీ చేయబడింది**

1. ఇది సర్ఫేసి చట్టం 2002లోని నిబంధనల ప్రకారం మీపై ప్రారంభించబడిన రికవరీ చర్యలను సూచిస్తుంది.
2. దిగువ షెడ్యూల్‌లో మరింత పూర్తిగా వివరించబడిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడం గురించి మీకు జారీ చేయబడిన 23.07.2025 నాటి స్వాధీన నోటీసును మరియు అమలులో ఉన్న సెక్యూర్డ్ ఆస్తిని రాబట్టడం కోసం అధీకృత అధికారి క్రింద పేర్కొన్న విధంగా వార్తాపత్రికలలో పేర్కొన్న స్వాధీన నోటీసును చూడండి. సెక్యూర్డ్ క్రెడిటర్‌గా బ్యాంకుకు ఇవ్వబడిన అధికారాలలో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్, 2002 మరియు దాని కింద ఉన్న నియమాల ప్రకారం.

వార్తాపత్రిక ప్రచురణ తేదీ: ది సౌత్ ఇండియా టైమ్స్ తేదీ: 25.07.2025, విశాలాంధ్ర తేదీ: 25.07.2025

3. పైన పేర్కొన్న రుణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు 25.04.2025 తేదీన డిమాండ్ నోటీసు మరియు 23.07.2025 తేదీన స్వాధీన నోటీసు జారీ చేసిన తర్వాత బకాయిలను పూర్తిగా చెల్లించడంలో విఫలమయ్యారు # పార్ట్ చెల్లింపు నిల్. అందువల్ల సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నిబంధనలు 8 & 9 ప్రకారం దిగువ షెడ్యూల్‌లో పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను చట్టంలోని సెక్షన్ 13(4) కింద "ఉన్నది ఉన్నట్లు" మరియు "ఏదయితో ఉంది అది" ప్రాతిపదికన విక్రయించాలని ప్రతిపాదించబడింది.
4. 04.08.2025 నాటికి రుణ ఖాతాలోని బకాయిలు రూ. 22,81,119/- మరియు పూర్తిగా తిరిగి చెల్లించే తేదీ వరకు అయ్యే ఖర్చులు / ఛార్జీలతో పాటు ఒప్పంద రేట్లు మరియు మిగిలిన వాటిపై మరింత వడ్డీ .
5. సర్ఫేసి చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002లోని నియమం 8(6) ప్రకారం 04.08.2025 నాటికి బ్యాంకు యొక్క బకాయిలు రూ. 22,81,119/- చెల్లించడానికి మేము ఇందుమూలంగా మీకు 30 రోజుల నోటీసు ఇస్తున్నాము. చెల్లింపు తేదీ వరకు వడ్డీ మరియు ఖర్చులు. షెడ్యూల్ చేయబడిన ఆస్తులను తిరిగి పొందేందుకు మీకు అందుబాటులో ఉన్న సమయం గురించి SARFEASI చట్టంలోని సెక్షన్ 13 (8) పై మీ దృష్టిని సారించాల్సిందిగా కోరుతున్నాము.
6. పైన పేర్కొన్న విధంగా బ్యాంకుకు బకాయిలను చెల్లించడం ద్వారా మీరు ఆస్తిని తిరిగి పొందడంలో విఫలమైతే, ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులు గడిచిన తర్వాత ఏ రోజునైనా SARFEASI చట్టంలోని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002లోని తగిన నిబంధనల ప్రకారం బకాయిలను తిరిగి పొందడానికి దానిని అమ్మకానికి ఉంచబడుతుంది. అమ్మకపు తేదీ, రిజర్వ్ ధర మరియు అమ్మకానికి సంబంధించిన ఇతర వివరాలను అందించే ఈ అమ్మకపు నోటీసు విడిగా అందించబడుతుంది.

ఆస్తుల షెడ్యూల్: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, గుండ్లపోచమ్మపల్లి గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద ఉన్న సర్వే నంబర్ 106లో హౌస్ బేరింగ్ నం. 5-172/2b, పిటిన్ నం. 1230103235, 120.0 చదరపు గజాలు లేదా 100.32 చదరపు మీటర్లు, ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్‌లో 1080 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 1080 చదరపు అడుగుల విస్తీర్ణంలో మొదటి అంతస్తు యొక్క మొత్తం. సరిహద్దు: ఉత్తరం: ఎస్ఎల్ఆర్ సొసైటీ భూమి, దక్షిణం: ఉషిగారి అమృత మరియు ఇతరుల ఓపెన్ ప్లాట్, తూర్పు: 14' వెడల్పు రోడ్డు, పశ్చిమం: యు అంజమ్మ ఓపెన్ ప్లాట్.

తేదీ:04.08.2025
స్థలం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్



**టైమ్స్ గ్రీన్ ఎనర్జీ (ఇండియా) లిమిటెడ్**

CIN: L40300TG2010PLC071153

కార్యాలయం: 6వ అంతస్తు, 602 ధ్రువతార అపార్ట్‌మెంట్స్, మెడినోవా కాంప్లెక్స్, సోమాజిగూడ, ఎర్రమంజిల్, హైదరాబాద్ - 500 082 | **కాంటాక్ట్ నంబర్**. 7702632033

**ఇమెయిల్ ఐడి:** timesgreenenergy@gmail.com | వెబ్‌సైట్: www.timesgreenenergy.com

**ప్రకటన**

ఇందుమూలంగా నోటీస్ ఇవ్వబడుతున్నది:

**ఎ. వార్షిక సాధారణ సమావేశం:**

టైమ్స్ గ్రీన్ ఎనర్జీ (ఇండియా) లిమిటెడ్ యొక్క పదిహేనవ వార్షిక సాధారణ సమావేశం (AGM) గురువారం, సెప్టెంబర్ 18, 2025న మధ్యాహ్నం 12:30 గంటలకు (IST) ఫ్లాట్ నంబర్. 202, నజాఫ్ బిల్డింగ్, రోడ్. నెం. 7, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ- 500082 వద్ద పేర్కొన్న వ్యాపారాన్ని నిర్వహించడానికి జరుగుతుందని ఇందుమూలంగా నోటీస్ ఇవ్వబడుతున్నది.

2024 25 ఆర్థిక సంవత్సరం (F.Y.) వార్షిక నివేదికతో పాటు AGM నోటీసును ఎలక్ట్రానిక్ రూపంలో సభ్యులకు వారి డిపాజిటరీ పార్టిసిపెంట్స్ (ఎలక్ట్రానిక్ షేర్‌హోల్డింగ్ విషయంలో)/కంపెనీ రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (భౌతిక షేర్‌హోల్డింగ్ విషయంలో) వద్ద రిజిస్టర్ చేయబడిన ఇమెయిల్-IDలకు పంపబడింది. ఇమెయిల్ ID లు నమోదు చేయని సభ్యుల కోసం, వాటాదారులు వీలైనంత త్వరగా డిపాజిటరీలు/RTAతో వారి ఇమెయిల్ ఐడిలను నవీకరించమని మేము అభ్యర్థిస్తున్నాము. నోటీసు మరియు వార్షిక నివేదికను కంపెనీ వెబ్‌సైట్ https://timesgreenenergy.com మరియు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL) www.evoting.nsdl.comలో కూడా యాక్సెస్ చేయవచ్చు.

**బి.రిమోట్ ఇ-ఓటింగ్:**

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108లోని నిబంధనలకు అనుగుణంగా మరియు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44 ప్రకారం, సభ్యులు తమ ఓటును ఎలక్ట్రానిక్‌గా వేసేందుకు వీలుగా నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL) ద్వారా వ్యాపారాన్ని లావాదేవీలు చేయడానికి కంపెనీ రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని అందించింది. ఇ-ఓటింగ్‌ను సులభతరం చేయడానికి కంపెనీ NSDLతో అవసరమైన ఏర్పాట్లు చేసింది. చట్టం ప్రకారం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

- ఇ-ఓటింగ్ వ్యవధి సెప్టెంబర్ 14, 2025 ఆదివారం (ఉదయం 9:00) ప్రారంభమై సెప్టెంబర్ 17, 2025 బుధవారం (సాయంత్రం 5:00) IST న ముగుస్తుంది. ఆ తర్వాత, ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడుతుంది.
- సభ్యుల ఓటింగ్ హక్కులు గురువారం, సెప్టెంబర్ 11, 2025 నాటికి కంపెనీ చెల్లించిన మూలధనంలో వారి వాటాకు అనులోమానుపాతంలో ఉంటాయి. సభ్యుడు ఓటు వేసిన తర్వాత, అతను/ఆమె దానిని తరువాత మార్చడానికి అనుమతించబడరు.
- నోటీసు పంపిన తర్వాత మరియు కటాఫ్ తేదీ నాటికి వాటాలను కలిగి ఉన్న తర్వాత కంపెనీలో సభ్యుడైన ఏ వ్యక్తి అయినా NSDLకి ఈ-మెయిల్ ID అంటే evoting@nsdl.co.in ద్వారా యూజర్ ID మరియు పాస్‌వర్డ్ కోసం అభ్యర్థించవచ్చు. సభ్యుడు ఇప్పటికే NSDLలో ఇ-ఓటింగ్ కోసం నమోదు చేసుకున్నట్లయితే, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయడానికి సభ్యుడు ఇప్పటికే ఉన్న యూజర్ ID మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు. యూజర్ ID మరియు పాస్‌వర్డ్‌కు సంబంధించిన వివరణాత్మక విధానం AGM నోటీసులో కూడా అందించబడింది.

మరిన్ని వివరాల కోసం, దయచేసి కంపెనీ వెబ్‌సైట్, NSDL మరియు BSEలో అందుబాటులో ఉన్న సమావేశం యొక్క నోటీసును చూడండి.

**సి. బుక్ క్లోజర్:**

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91 మరియు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 42 ప్రకారం, 15వ వార్షిక సర్వసభ్య సమావేశం కోసం సభ్యుల రిజిస్టర్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ బుక్స్ గురువారం, 11 సెప్టెంబర్ 2025 నుండి బుధవారం, 17 సెప్టెంబర్ 2025 వరకు (రెండు రోజులు కూడా కలుపుకొని) మూసివేయబడతాయి.

డైరెక్టర్ల బోర్డు ఆదేశం ప్రకారం
టైమ్స్ గ్రీన్ ఎనర్జీ (ఇండియా) లిమిటెడ్ కోసం
సం/-
వాణి కనుపర్తి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 06712666

స్థలం: హైదరాబాద్
తేదీ: ఆగస్టు 25, 2025


# సాదాబైనామాల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం

మొదటిపేజీ తరువాయి..

నిబంధనలు రూపొందించినట్లు అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కోర్టుకు తెలిపారు. ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సీజే ధర్మాసనం ఈ రోజు ఉత్తర్వులు వెలువరించింది. గతంలో విధించిన స్టేను ఎత్తివేస్తూ ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ ముగించింది. దీంతో దాదాపు 9 లక్షలకు పైగా ఉన్న సాదాబైనామాల క్రమబద్ధీకరణకు మార్గం సుగమం కానుంది. చాలా రోజులుగా ఎదురుచూస్తున్న రైతులకు ప్రయోజనం చేకూరనుంది. సాదాబైనామాలపై కొత్త చట్టంలో ప్రత్యేకంగా నిబంధనలు రూపొందించామని.. గతంలో ఇచ్చిన స్టే ఎత్తేయాలని, రిజిస్ట్రేషన్లకు అనుమతించాలని ప్రభుత్వం హైకోర్టుకు విజ్ఞప్తి చేసింది. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం మంగళవారం మరోసారి విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్(ఏజీ) సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా భూభారతి చట్టం తీసుకొచ్చిందని, అందులోని సెక్షన్ 6 ప్రకారం సాదాబైనామాలను క్రమబద్ధీకరించే అధికారం సర్కారుకు ఉందని తెలిపారు. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది జె.ప్రభాకర్ వాదిస్తూ.. సాదాబైనామాల క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులు చాలా తక్కువ అని, తమ దరఖాస్తులను అనుమతించరనే ఉద్దేశంతో దరఖాస్తు చేసుకోని చిన్న, సన్నకారు రైతులు చాలా మంది ఉన్నారని పేర్కొన్నారు. అనర్హుల దరఖాస్తులే ప్రస్తుతం అనుమతి పొందే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఏజీ వాదనతో ఏకీభవించింది. 2020 అక్టోబరు 12 నుంచి 2020 నవంబరు 11 వరకు వచ్చిన సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించవచ్చని తెలిపింది.

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

మొదటిపేజీ తరువాయి..

ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు- అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీ-పీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు- చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ- కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు- చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు- ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# భాగ్యనగరంలో ఉత్సవాలకు ప్రత్యేకత

### ఖైరతాబాద్ గణపతికి పెరుగుతున్న ఆదరణ
### వేలంలో బాలాపూర్ లడ్డూ ప్రత్యేకం

హైదరాబాద్,ఆగస్ట్26(సాక్ష్యం): గణేశ్ ఉత్సవాల పేరెత్తగానే మహారాష్ట్ర తరవాత హైదరాబాదే గుర్తుకు వస్తుంది. హైదరాబాద్‌లో ఈ ఉత్సవాలకు అంతటి ఘనత ఉంది. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించు కునేందుకు ఏటా లక్షల్లో జనం తరలి వస్తారు. ఇక్కడ ఏటా ఓ రకమైన వినాయకుడి ప్రతిమను తయారు చేస్తున్నారు. మట్టి గణపతికి ప్రాధాన్యం పెరిగింది. బాలాపూర్ లడ్డూ వేలానికి ప్రతీక.ఇలా అనేక ప్రత్యేకతలు వినాయక ఉత్సవాల్లో ఉన్నాయి. నిమజ్జనం కూడా జంటనగరాల్లో బహుళ ప్రాచుర్యం పొందింది. హైదరాబాద్‌లోని కొన్ని వినాయక మండపాలలో లంబోదరుడి లడ్డూ ప్రసాదాన్ని కొందరు ముస్లిం, క్రిస్టియన్లు వేలంపాట ద్వారా దక్కించుకోవడం అందుకు తార్కాణం. అంతేకాదు, చార్మినార్ తదితర ప్రాంతాలలో గణపతి శోభాయాత్ర సమయంలో కొందరు ముస్లింలు ఎదురెళ్లి భక్తులకు మంచినీరు అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన సందర్భాలెన్నో. రాజా బహద్దుర్ వేంకటరామారెడ్డి హైదరాబాద్ కొత్వాల్‌గా బాధ్యతలు నిర్వర్తి స్తున్న సమయంలో గణపతి శోభాయాత్రలో చిన్నపాటి సమస్య తలెత్తింది. ఆ సమయంలో ఒక ఉన్నత పోలీసు అధికారిగా ఆయన అనుసరించిన వ్యూహం నేటి పోలీసులకూ ఆదర్శనీయం. గణపతి నిమజ్జనం సమయంలో కొందరు పోలీసులే భక్తులతో గొడవపెట్టు కున్నారు. దాంతో, ఊరేగింపు నడిరోడ్డుపై నిలిచింది. భక్తులు వినాయకుడి శోభాయాత్ర పల్లకిని నడిరోడ్డుపై దింపేశారు. ఆ సంగతి తెలిసి హుటాహుటిన సంఘట నా స్థలానికి చేరుకున్న కొత్వాల్, సమస్యకు కారణమైన పోలీసు జవానులను మందలించారు. అయినా భక్తులు వాదులాట ఆపలేదు. దాంతో వేంకటరామారెడ్డి స్వయంగా వినాయకుని ఊరేగింపు పల్లకిని భుజానికెత్తుకోబోయారు. అప్పుడుగానీ పరిస్థితి సద్దుమణగలేదు. నిమజ్జనం ప్రశాంతంగా సాగింది. ఆ సంఘటన తాలూకూ విషయాలు కొత్వాల్ వేంకటరామారెడ్డి జీవిత చరిత్ర ద్వారా తెలుస్తాయి. నగరంలో వినాయకచవితి జోష్ నెలకొంది. రోడ్ల నిండుగా విగ్రహాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహం వద్ద ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. భాగ్యనగరంలో గణేశ్ ఉత్సవాలు తొలిసారిగా పాతబస్తీలోని శాలిబండ ప్రాంతంలో ప్రారంభ మయ్యాయి. కులమతాలకతీతంగా అందరూ కలిసి గణపతి మండపాలను నెలకొల్పడం, తద్వారా రాజకీయ చర్చలు, స్వాతంత్య స్ఫూర్తిని యువతలో ప్రేరేపించే సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే క్రతువుకు శ్రీకారం జరిగింది. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు, ధనిక, పేద తేడా లేకుండా అందరూ ఆ కార్యక్రమాలు చూసేందుకు పెద్ద ఎత్తున మండపాల వైపు తరలి వస్తారు.


**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN: U65923KL2010PLC039179

www.manappuramhomefin.com

**డిమాండ్ నోటీసు**

[illegible]

# తిరుమల పవిత్రతను కాపాడటం మా ప్రధమ కర్తవ్యం

**ఏడుకొండలను అన్యాక్రాంతం కానివ్వం**

**టీటీడీపై విష ప్రచారాన్ని ఖండిస్తున్నాం**

**టిటిడి భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించింది మీరు కాదా ?**

**దేవలోక్ యాజమాని అజయ్ కుమార్ ను బెదిరించి భూములను బలవంతంగా లాక్కుంది మీరు కాదా ?**

**మీ పాలనలో ప్రైవేట్ వ్యక్తులకు భూకేటాయింపులు చేయకపోతే ఈరోజు సమస్యే లేదు కాదా ?**

**మా పాలక మండలి ద్వారా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం.**

**టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు**

తిరుమల(సాక్ష్యం): తిరుమల పవిత్రతను కాపాడుతూ, సప్తగిరులను ఆనుకుని ఉన్న భూములను అన్యాక్రాంతం కానివ్వమని, ఆ భూమిని భక్తుల సౌకర్యాల కోసం వినియోగించనున్నట్లు టీటీడీ చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి అతిథి భవనంలో మంగళవారం సాయంత్రం టీటీడీ చైర్మన్, బోర్డు సభ్యులు శ్రీ జి.భాను ప్రకాష్ రెడ్డి, శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి, శ్రీమతి పనబాక లక్ష్మి, టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మంలతో కలిసి



మీడియా సమావేశం నిర్వహించారు. టిటిడి మీద చేస్తున్న విష ప్రచారపు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. హిందూ బంధువులకు మీడియా ద్వారా వాస్తవాలు తెలియజేస్తున్నా... 2008లో పిపిపి ద్వారా 30.32 ఎకరాల టూరిజం ల్యాండ్ ను దేవలోక్ కు ఇవ్వాలని ఎంవోయూ చేసుకున్నారు. 2011న ఇంటర్నేషనల్ బెడ్డింగ్ ప్రాసెస్ ద్వారా ఎల్.ఓ.ఐ ద్వారా దేవలోక్ కేటాయింపు, 2014న ఆ భూమిని దేవలోక్ కు టూరిజం శాఖ కేటాయింపు, 2021 ఏడాదిలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎన్విరాన్ మెంట్ క్లియరెన్స్ ఇవ్వగా, గత ప్రభుత్వం 20 ఎకరాల భూమిని ముంతాజ్ హోటల్ కు, మరో 5 ఎకరాలు మేడా ప్రాజెక్ట్ కు కేటాయించారని తెలిపారు. ముంతాజ్ హోటల్ కు భూములు కేటాయించడంపై అప్పట్లో పెద్ద ఎత్తున హిందూ సంఘాలు ధర్నాలు, నిరసనలు చేపట్టారని గుర్తు చేశారు. 18.11. 2024 లో టిటిడి బోర్డు రెండో అంశం క్రింద సదరు అంశాన్ని చర్చించి ముంతాజ్ హోటల్ కు ఇవ్వడం సబబు కాదని తీర్మానం చేసి గవర్నమెంట్ కు పంపామన్నారు. మార్చి 21న ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల వచ్చిన సందర్భంలో ఈ అంశంపై చర్చించి సదరు 25 ఎకరాలతో పాటు మిగిలిన భూములను కలిపి మొత్తం 50 ఎకరాల భూమిని టిటిడి తీసుకోవాలని నిర్ణయించిందన్నారు. ముంతాజ్ హోటల్ వారితో స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబు సంప్రదింపులు చేసి మరోచోట రోడ్డుకు అటు వైపు స్థలం కేటాయించేందుకు అంగీకరించేలా ఒప్పించారని తెలిపారు. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి ఇప్పటికే రూ. 30 కోట్లు ఖర్చు చేశామని మొండికేయడంతో ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకుని స్థలం మార్పిడికి అంగీకరించేలా చేసారన్నారు. దీనికి సంబంధించి స్థలం మార్పిడి అంశం ప్రాసెస్ లో ఉండగానే కొంత మంది ఉద్దేశ్యపూర్వకంగా రోజుకో విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. టూరిజం ల్యాండ్ ను ముంతాజ్ హోటల్ కు కేటాయించింది మీ పాలనలో కాదా అని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు ప్రశ్నించారు. టిటిడి భూములను ప్రైవేట్ వాళ్లకు ఇచ్చింది మీరే కదా, టిటిడి భూములను మీ పాలనలో ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకపోతే ఈ రోజు ఈ సమస్యే ఉండేది కాదు కదా, తప్పులన్నీ మీరు చేసి సిబిఐ విచారణ కోరడం హాస్యాస్పదం అని తెలిపారు.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులను ఒకటే కోరుతున్నా, నూతన పాలక మండలి వచ్చాక భక్తుల సౌకర్యాలు కల్పించాలనే ధ్యాస తప్ప మరో ఆలోచనే తమకు లేదని, అయినా టిటిడి మీద స్వప్రయోజనాల కోసం విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. నిజమైన శ్రీవారి భక్తులు ఎవరూ పదే పదే తిరుమల పవిత్రను పలుచన చేసి మాట్లాడరని హితవు పలికారు. దేవలోక్ యాజమాని శ్రీ అజయ్ కుమార్ ను బెదిరించి సదరు స్థలాన్ని స్వాధీనం చేసుకున్నది వాస్తవం కాదా అన్నారు. శ్రీ అజయ్ కుమార్ సైతం అప్పటి బెదిరింపులపై ఫిర్యాదు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. శ్రీ అజయ్ కుమార్ అప్పట్లో ఫిర్యాదు చేసిన ప్రతులను మీడియాకు పంపిణీ చేశారు. రోడ్డుకు ఎదురుగా ఉన్న భూమిని టూరిజం శాఖకు కేటాయించేందుకు తాజా టిటిడి బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. టిటిడి బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వ ఆమోదం కోసం పంపామన్నారు. దీనికి సంబంధించిన ఫైల్ ప్రాసెస్ లో ఉందన్నారు. వాస్తవాలు ఇలా ఉండగా సదరు అంశంపై శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి రోజుకో విధంగా వక్రీకరించి మాట్లాడుతున్నారన్నారు. టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, 2019 నుండి 2024 వరకూ హిందూ వ్యతిరేక ప్రభుత్వం రాజ్యమేలిందని, శ్రీవారి పరకామణిలో అవినీతి జరిగితే దొడ్డిదారిన లోక్ అదాలత్ లో కేసు పరిష్కరించుకోవడం చూస్తే వారి చిత్తశుద్ధి ఏపాటితో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి పరకామణిలో అవినీతి కేసును తిరిగి దర్యాప్తు చేయిస్తామన్నారు. రాజకీయ నిరుద్యోగిగా మారిన టిటిడి మాజీ ఛైర్మన్ శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి తన నోటిని అదుపులో పెట్టుకోవడం మంచిదని హితవు పలికారు. బోర్డు సభ్యులు డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, ముంతాజ్ హోటల్ అంశం తెర మీదకు తెచ్చిందే గత ప్రభుత్వం హయాంలో అని తెలిపారు. దేవలోక్ యజమాని శ్రీ అజయ్ కుమార్ తన వద్దకు వచ్చి వారి బాధ వెళ్లగక్కున్నారన్నారు. బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి మాట్లాడుతూ, ప్రతిపక్షాలు టీటీడీ బోర్డుపై ఎటువంటి ఆరోపణలూ చేసే అవకాశం లేక వారి పాలనలో జరిగిన తప్పులను ప్రస్తుత బోర్డు చేసినట్లు బురద చల్లుతున్నారన్నారు. టిటిడి చైర్మన్, పాలక మండలి భక్తులకు విశేష సేవలు అందిస్తుందని చెప్పారు.

## ఫోటోగ్రఫీ పోటీలో జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయం

హైదరాబాద్(సాక్ష్యం): ఫోటోగ్రఫీ పోటీలో జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయ మని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఇటీవల జాతీయ ఫోటోగ్రఫీ పోటీలలో



గోల్డ్ మెడల్ సాధించిన సాక్షి సీనియర్ ఫోటోజర్నలిస్టు కంది భజరంగ్ ప్రసాద్ ను మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఫోటోగ్రఫీలో ఇప్పటివరకు 80 అవార్డులు రావడం జిల్లాకే ఖ్యాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. సుంకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది బజరంగ్ ప్రసాద్ జాతీయ ఫోటోగ్రఫీ గోల్డ్ మెడల్, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఫోటో అవార్డు పొందినందుకుగాను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, సుంకరి బిక్షం గౌడ్, బిక్షపతి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**కోదాడ ఆగస్టు 26 (సాక్ష్యం )**

వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో మంగళవారం కోదాడలోని కోదండ రామాలయం ముందు దాత వెంపటి సాయి నితీష్,వెంపటి శ్రీలౌక్య సహకారంతో 100 వినాయక విగ్రహాలు మరియు వాసవి క్లబ్స్ డి ఐ






చల్లా లక్ష్మీనరసయ్య రాధిక దంపతుల సహకారంతో 101 మట్టి వినాయక విగ్రహాలను శ్రీమన్నారాయణ కాలనీ వాసులకు ముఖ్య అతిథిగా హాజరైన వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు పంపిణీ చేశారు. వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలని వాడాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని ,దాతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు,సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐ పి సి పబ్బా గీత,ఆర్ సి బెలిదే భరత్ కుమార్, డి ఐ చల్లా లక్ష్మీనరసయ్య, డిపిఓ ఇమ్మడి సతీష్ బాబు, డి పి వో బండారు శ్రీనివాసరావు,వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు చిత్తలూరి భాస్కర్,చుండూరు నాగమల్లేశ్వరరావు,యూత్ క్లబ్ బాధ్యులు అఖిల్ సాయి,వాసవి వనిత క్లబ్ సెక్రెటరీ వంకాయల స్వాతి,క్లబ్ సభ్యులు చిత్తలూరి తిరపయ్య,భారతి, ఇమ్మడి సంధ్య, పలువురు పాల్గొన్నారు.

## యూరియా పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వం వలన ఇబ్బంది పడుతున్న రైతులు

**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 26 (సాక్ష్యం న్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలో వర్షాకాలం సీజన్లో యూరియా కొరతతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజలకు యూరియా కొరత తీర్చడం లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు పోగుల సైదులు గౌడ్ ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ స్టార్ట్ అయి దాదాపు రెండు నెలలు అవుతున్న ప్రజలకు ఎరువుల కొరత తీర్చడం లేదు ప్రజలు పిఎసిఎస్ సొసైటీలు, ఆగ్రో ఫార్మ్ యూరియా షాపుల దగ్గర గంటల తరబడి నిలబడి ఏరియా కోసం అనేక పాట్లు పడుతున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టారు కేంద్ర ప్రభుత్వం మీద సాకు చూపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఉన్నప్పటికీ రైతులకు ఎరువుల కొరత తీర్చలేకపోవడం వలన తెలంగాణ రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోకుండా సమన్వయంతో పనిచేసి ఎరువుల కొరతను నియంత్రించి రైతుల కష్టాలు తీర్చాలన్నారు లేని పక్షంలో రైతులు తిరగబడితే జరిగే పరిణామం ఊహించడానికి భయంకరంగా ఉంటాయన్నారు.

## మట్టి గణపతులను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడండి

### సికెఎం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ధర్మారెడ్డి

వరంగల్ ఆగష్టు26(సాక్ష్యం న్యూస్ ) : మట్టి గణపతే మహా గణపతి అనే భావనతో మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సి కె ఎం గవర్నమెంట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ధర్మారెడ్డి అన్నారు. సి కె ఎం కళాశాల ఎన్ సిసి క్యాడెట్లు పర్యావరణం కోసం మట్టి గణపతి విగ్రహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ సిసి క్యాడెట్లు మట్టితో గణపతి విగ్రహాలను తయారు చేసి సహజ సిద్ధంగా ప్రకృతిలో దొరికిన వాటితోనే అలంకరించారు. వారి యొక్క ప్రసంగాలతో, పాటలతో మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మనం ఎంతో ఆత్మీయతతో ఉత్సాహంతో జరుపుకునే గణేశ చతుర్థి పండుగను ప్రశాంత వాతవరణంలో నిర్వహించుకో వాలన్నారు. వివిధ రసాయనాలతో తయారు చేసే , ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, కృత్రిమ వర్ణాలతో తయారుచేసిన విగ్రహాలు వినియోగించడం వలన పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతోందన్నారు. ఈ విగ్రహాలు నీటిలో కరిగే లక్షణం లేనందున చెరువులు, నదులు కాలుష్యానికి గురవుతున్నాయన్నారు. జలజీవుల ప్రాణాలకు హాని కలుగుతుందని తెలిపారు. పర్యావరణ హితమైన సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణేష్ విగ్రహాలు ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. మన భవిష్యత్తు తరం కోసం పచ్చని భూమి, పరిశుభ్రమైన నీరు, పరిశుభ్రమైన గాలి అవసరం అందుకోసం మనం ఈరోజు మార్పు తీసుకురావాలన్నారు. మన భక్తి ప్రకృతిని హాని కలిగించకుండా ఉండాలన్నారు. ఈ వినాయక చవితి వేడుకను మనం ఆనందంగా పర్యావరణహితంగా







జరుపుకుందామని, మనం తీసుకునే చిన్న చిన్న మార్పులు భవిష్యత్తులో పెద్ద మార్పులకు దారితీస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే ఎల్ వి వరప్రసాద్, డాక్టర్ విజయ పాల్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, లైబ్రరీ అనిల్, ఆయేషా, సూపర్ ఇండెంట్ శ్రీనివాస్ , జ్ఞానేశ్వర్ ,పాష,గెస్ట్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఎన్ సిసి క్యాడేట్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మెదక్ స్వచ్ఛ మున్సిపాలిటీ గా తీర్చి దిద్దాలి

### పరిసరాల పరిశుభ్రత- స్వచ్ఛమైన తాగునీరు ప్రజారోగ్యం ప్రత్యేక శ్రద్ధ

మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 26 ఆగస్టు: మెదక్ మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతూ జంతు జనన నియంత్రణ చర్యలు చేపడుతూ ప్రజారోగ్యం- స్వచ్ఛమైన తాగునీరు పరిసరాల పరిశుభ్రతపై పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించి న కలెక్టర్ జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. జంతు జనన నియంత్రణ కోసం చేపడుతున్న ఆపరేషన్ ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపాలిటీలో పర్యటిస్తూ పరిసరాల పరిశుభ్రతలో భాగంగా. తడి చెత్త పొడి చెత్త వేరుచేసి శానిటేషన్ సిబ్బందికి అందించాలని మెదక్ మున్సిపాలిటీ స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని వార్డు ల వారీగా పట్టణ ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి నివృత్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. పరిసరాల పరిశుభ్రత- స్వచ్ఛమైన తాగునీరు ఆయిల్ బాల్స్ చేయాలని ఫాగింగ్ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలు వ్యక్తిగత శారీరక చెత్తను ఎక్కడ బడితే అక్కడ పార వేయకుండా కట్టుదిట్టమైన క్రమశిక్షణ చర్యలు చేపడుతూ



ప్రజారోగ్యం అంశాలను ప్రధాన ఏజెండాగా చేసుకుని ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు దోమలు పుట్టకుండా కుట్టకుండా దోమల లార్వాలను సమూలంగా నిర్మించేందుకు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని కాలానుగుణ వ్యాధులను సమూలంగా నిర్మూలించేందుకు పట్టణ ప్రజలు ప్రజారోగ్య, మున్సిపాలిటీ అధికారులకు సహకరించాలన్నారు. మెదక్ పట్టణంలో వ్యాపారులు ఇష్టమైన రీతిలో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం తగదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి టౌన్ ప్లానింగ్ అధికారి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఉప్పల్ పిహెచ్సి సూపర్వైజర్ భోగ ప్రకాష్ సేవలు అభినందనీయం : బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్, ఆగస్టు 26 (సాక్ష్యం): ఉప్పల్ పిహెచ్సిలో , పిహెచ్సి సూపర్వైజర్ గా భోగ ప్రకాష్ సేవలు అభినందనీయమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. పదోన్నతి పై ఎక్స్టెన్షన్ ఆఫీసర గా వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పదోన్నతి పై వెళుతున్న భోగ ప్రకాష్, గొంగిడయ్య ను శాలువాతో సత్కరించి వారి సేవలు చాలా



అభినందనీయమన్నారు. ఉప్పల్ పిహెచ్సి అంటే భోగ ప్రకాష్ అని ఒక ప్రత్యేక మార్కు వేసుకున్నారని పార్టీలకు అతీతంగా ఏ నాయకులు వచ్చినా సమాన భావంతో చూసే ఏకైక వ్యక్తి అని ఉప్పల్ పిహెచ్సి ని తన విశిష్ట పనితనంతో ఎన్నో అవార్డులు ఉప్పల్ పీహెచ్సీకి వచ్చిన విషయంలో, తన కృషి ఎంతో ఉందని కొనియాడారు, ఉప్పల్ పిహెచ్సి భోగ ప్రకాష్ ను ఎప్పటికీ మరిచిపోదని తాను ఎక్కడ పనిచేస్తున్న అక్కడ సహ ఉద్యోగులు మంచి మిత్రుని పొందుతారని ,వారిని మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వారిని ఉప్పల్ కి పిలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ పిహెచ్సి వైద్య అధికారి సౌసల్యారాన్ని పీహెచ్సీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొమురయ్య పదవి విరమణ సన్మాన మహోత్సవం

**ఖానాపురం ఆగష్టు 26(సాక్ష్యం న్యూస్ ) :**

ఖానాపురం మండల కేంద్రానికి చెందిన నూనెల కొమురయ్య పశు వైద్య శాఖలో ఓఎస్ గా పనిచేస్తూ పదవి విరమణ చేస్తున్న



సందర్భంగా ఖానాపురంలో పదవి విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హాజరైన మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో చివరి మైలురాయని అన్నారు. కొమురయ్య తన వృత్తి పట్ల అత్యంత నిబద్ధతతో పని చేశారు. ఉన్నతాధికారుల నుండి సైతం ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్నారని అభినందించారు. అనంతరం కొమురయ్య దంపతులను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ మాజీ ఎంపిటిసి బోడ పూలు నాయక్ పార్టీ నాయకులు మచ్చిక శ్రీకాంత్, యాకూబ్, తోటకూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ జ్యోతిరావు పూలే హాస్టల్‌లో ఎలుకలు సంచారం

- ఎలుకలు కరచడంతో ముగ్గురు విద్యార్థులకు చికిత్స
- 20 మంది విద్యార్థులకు వైరల్ ఫీవర్ - కొద్ది రోజుల క్రితం సరైన వసతులు లేవని విద్యార్థులు రోడ్డు ఎక్కిన విషయం మరువకుందే మరో ఘటన



**అలంపూర్ డివిజన్ ఆగష్టు 26 (సాక్ష్యం న్యూస్)** జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో ఉన్నటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్లో ఎలుకలు సంచారంతో ముగ్గురు విద్యార్థులకు ఎలుకలు కరవడంతో చికిత్స కొరకు గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన గురుకుల పాఠశాలలో వైరల్ ఫీవర్ తో అస్వస్థకు గురైన 20 మంది విద్యార్థులు గత కొద్ది రోజుల క్రితం హాస్టల్లో కనీస వసతులు లేవు అని రోడ్డెక్కిన విద్యార్థులు అట్టి విషయం తెలిసిందే.గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ హాస్టలను పరిశీలించి ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసి ముగ్గురికి మెమో జారీ చేయడం జరిగింది.అట్టి విషయం మరువకముందే మరో సంఘటన హాస్టల్లో జరగడం జరిగింది.అట్టి విషయం పై "హాస్టల్ ప్రిన్సిపాల్"ను వివరణ కోరగా ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ,హాస్టల్లో ఎలాంటి ఎలుకలు ఎవరికి కరవలేదు,ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో వాతావరణాన్ని బట్టి విద్యార్థులకు వైరాల్ ఫీవర్ వస్తూ ఉన్నాయి తప్ప ఎలాంటి ఎలుకలు కరచడం జరగలేదు అని ప్రిన్సిపాల్ తెలపడం జరిగింది.

## రైతులకు అవసరం మేరకే యూరియా ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 26 (సాక్ష్యం న్యూస్)** జిల్లాలో యూరియా కోసం వచ్చే రైతులకు అవసరం మేరకే ఇవ్వాలని అదనంగా ఇవ్వడానికి వీల్లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం నాగవరం శివారులో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా నిల్వ ఎంత ఉంది? రైతులకు ఎంత మేర సరఫరా చేస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కోసం వచ్చే రైతులకు అవసరం మేరకే ఇవ్వాలని అదనంగా ఇవ్వడానికి వీల్లేదని సూచించారు. ఎకరానికి కేవలం ఒక బస్తా మాత్రమే ఇవ్వాలని, అది కూడా పట్టాదార్ పాస్ పుస్తకం తనిఖీ చేసిన తర్వాతే ఇవ్వాలని అదనంగా ఇస్తే చర్యలు తప్పవని సూచించారు. రైతులు ఎక్కువమంది వచ్చి లైన్లో ఉంటే వారికి మొదటిసారి ఎంత ఇచ్చారు అనే వివరాలను చెక్ చేయాలని సూచించారు. ఎఈవోలు దగ్గర ఉండి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిఎసిఎస్ లో యూరియా నిల్వకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేశారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 26 (సాక్ష్యం న్యూస్)** ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కొత్తకోట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల 3 కేసులు నమోదైన నేపథ్యంలో సంబంధిత ప్రాంతాల్లో యాంటీ లార్వా, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రాట్ పరీక్షలను నిర్వహించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. డెంగ్యూ కు సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీల సంఖ్య పెంచాలని సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## విద్య అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే జీఎంఆర్





**దేవరకద్ర ఆగష్టు 26 (సాక్ష్యం న్యూస్)** విద్య అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ బోధన బ్యాసన పోల్గొని ఆయన ప్రసంగించారు. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ ను గాలికి వదిలేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దనే ఉంచుకుని, విద్యపై అధిక దృష్టిని కేంద్రీకరించి, విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశారని, అంతేకాక అడిగిందే తడవుగా పల్లమరి వద్ద ఐటిఐ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) కాలేజ్ ను మంజూరు చేశారని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి డిగ్రీ కాలేజీ కేంద్రానికి జూనియర్ కాలేజ్ ను తీసుకు వచ్చామని, గత పదేళ్లలో బిఆర్ఎస్ చేయలేనిది 18 నెలల కాలంలో చేసి చూపించామని ఆయన అన్నారు. తదనంతరం రాష్ట్ర ప్రభుత్వం -వెటర్నరీ శాఖ ఆధ్వర్యంలో యానిమల్స్ కు పి పి ఆర్ వ్యాధి నివారణ కు టీకా లు వేసే ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలి

- జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల ఆగష్టు 26 (సాక్ష్యం న్యూస్)** విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ, భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యతని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తో కలిసి మొక్కలు నాటి అందరిలో స్ఫూర్తిని నింపారు.ఈ సందర్భంగా గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ,వాతావరణ సమతుల్యాన్ని కాపాడి భావితరాలకు స్వచ్ఛమైన గాలి అందించేందుకు ప్రభుత్వం వనమహోత్సవం ద్వారా పచ్చదనాన్ని పెంపొందిస్తోందని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు.జిల్లాలో అటవీ విస్తీర్ణం చాలా తక్కువగా ఉన్నందున భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలన్నారు.జిల్లాలో అటవీ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకొని పచ్చదనాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు.గ్రామ స్థాయిలోనూ మొక్కలు పెంపకంపై కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలని సూచించారు.ఇది ఒక కార్యక్రమం కాదని,మన సమాజ బాధ్యతగా భావించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.గద్వాల జిల్లా అటవీ విస్తీర్ణం తక్కువగా ఉండటంతో, అందరూ జిల్లాలో పచ్చదనం పెంపొందించి ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు.పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రజల ఉద్యమంగా మారాలని,అందరూ సమిష్టిగా ముందుకు రావాలని కోరారు.ప్రతి ఒక్కరు కనీసం పది మందికి చెట్లు నాటమని చెప్పాలని,ఆ పది మంది మరికొందరికి చెప్పాలని,ఈ విధంగా అవగాహన విస్తరించి భావితరాలకు శుభ్రమైన గాలి,ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలని అన్నారు. జిల్లాకు కేటాయించిన 15 లక్షల మొక్కల లక్ష్యంలో ఇప్పటి వరకు 88 శాతం పూర్తి అయిందని తెలిపారు.జూలై%-%సెప్టెంబర్ నెలల్లో సమృద్ధిగా వర్షాలు ఉండే ఈ సమయంలో అన్ని శాఖలు తమ లక్ష్యాలను పూర్తిగా సాధించి,నాటిన ప్రతి మొక్కను భాధ్యతగా సంరక్షించాలని కలెక్టర్ సూచించారు.జిల్లా అటవీ అధికారి కె.వి.ఎస్.ప్రసాద్ రెడ్డి, ఐ.ఎఫ్.ఎస్.మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించిందని తెలిపారు.గద్వాల జిల్లాలో భాగంగా గ్రామీణ అభివృద్ధి శాఖకు 6.8 లక్షలు,హార్టికల్చర్ శాఖకు 2 లక్షలు, పంచాయతీ రాజ్ శాఖకు 3.6లక్షలు,మున్సిపాలిటీలకు 6 లక్షల మొక్కల లక్ష్యాలు కేటాయించబడ్డాయని వివరించారు.ఇప్పటికే జిల్లాలో గణనీయమైన లక్ష్య సాధన జరిగిందని తెలిపారు.ఈ రోజు మెడికల్ కళాశాల ఆవరణలో 100 చెట్లు నాటుతున్నట్లు తెలిపారు. గద్వాల్ అటవీ ప్రాంతం తక్కువ విస్తీర్ణంలో ఉన్నందున,నాటిన ప్రతి మొక్కను ప్రాణంలా భావించి కాపాడుకోవాలని సూచించారు.ప్రజలు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్వేజ్ అహ్మద్,గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మహబూబ్ ఖాన్,హాస్పిటల్ సూపరింటెండెంట్ ఇందిరా,కళాశాల సూపరింటెండెంట్ నాగేశ్వర్ రావు,ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు
## మట్టి వినాయకుడి విగ్రహాలను వినియోగించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల ఆగష్టు 26 (సాక్ష్యం న్యూస్)** పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను వినియోగించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అన్నారు. మంగళవారం ఐ.డి.ఓ.సి ఆవరణలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి తయారు చేసిన 2000 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షకు మట్టి గణపతి విగ్రహాల వినియోగం ఎంతో ముఖ్యమని అన్నారు.సాధారణంగా,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నదులు లేదా చెరువుల్లో వేయడం ద్వారా వాటిలోని రసాయన పదార్థాలు నీటిని కలుషితం చేస్తాయని తెలిపారు.మట్టి విగ్రహాలు సహజంగా కరిగి పోతాయని, వాటి వినియోగం పర్యావరణానికి ఎటువంటి హానీ కలిగించదని వివరించారు. పట్టణాలతో పాటు గ్రామాలలో కూడా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని,గణేష్ చతుర్థి పర్యావరణహిత పండుగగా జరుపుకోవాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టరేట్లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఏ.ఎస్.పి శంకర్ రెడ్డి,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నిశిత,బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా,పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ విమల,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మట్టి వినాయకులను ప్రోత్సహించి
## పర్యావరణాన్ని కాపాడండి: మండల విద్యాధికారి సురేష్





**మల్దకల్ ఆగష్టు 26 (సాక్ష్యం న్యూస్)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నేడు ఎకో క్లబ్ గణపతి పేరుతో మట్టి వినాయకులను తయారు చేయడం అయినది పర్యావరణ పరిరక్షణ, కాలుష్య రహిత నీటి పరిరక్షణ విషయాలను దృష్టి యందు ఉంచుకొని విద్యార్థులచే విద్యార్థులచే మట్టి వినాయకులను తయారు చేయించి, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించడం అయినది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి సురేష్ మాట్లాడుతూ, విద్యార్థులు మట్టి వినాయకులను ప్రోత్సహించాలని పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మహిళలు ర్యాంప్ ప్రోగ్రాం ద్వారా
## లభించే అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు





**గద్వాల ఆగష్టు 26 (సాక్ష్యం న్యూస్)** మహిళలు ర్యాంప్ ప్రోగ్రాం ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు.మంగళవారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు వీ హబ్ ఆధ్వర్యంలో మహిళా పరిశ్రామికవేత్తలకు "ర్యాంప్ (ఆర్ఎఎంపి) యాక్సిలరేషన్ ప్రోగ్రాం"పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,మహిళలు వ్యాపార రంగంలో ముందుకు రావడానికి వి హబ్ ఒక బలమైన వేదికగా పనిచేస్తోందని అన్నారు.ర్యాంప్ కార్యక్రమం ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలు,రుణాలు,శిక్షణా సదుపాయాలు, మెంటార్షిప్ అవకాశాలపై మహిళలకు అవగాహన కల్పించబడుతోందని తెలిపారు. ఈ బూట్‌క్యాంప్ ద్వారా ప్రోగ్రాం పై అవగాహన కల్పించి, మహిళా పరిశ్రామికవేత్తల నుంచి దరఖాస్తులు స్వీకరించబడ్డాయని తెలిపారు. టెక్స్టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, మాన్యుఫాక్చరింగ్, హస్తకళ వంటి రంగాల్లో వ్యాపారులకి బిజినెస్ నైపుణ్యాల శిక్షణ,ప్రొడక్ట్ డెవలప్మెంట్ %డ% డైవర్సిఫికేషన్, బ్రాండింగ్ %డ% మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతులు అందించబడతాయని తెలిపారు. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామికవేత్తలకు తమ వ్యాపార అభివృద్ధిని వేగవంతం చేసి ఆదాయాన్ని పెంచుకునే అవకాశముందని తెలిపారు.అనంతరం మహిళా పారిశ్రామికవేత్తలు తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు,భవిష్యత్తులో తాము చేపట్టదలచిన వ్యాపారాలపై అధికారుల నుంచి స్పష్టతలు పొందారు.ఈ కార్యక్రమంలో వీ హబ్ - సోషల్ ఇంపాక్ట్ %డ% ఎంటర్‌ప్రెన్యూర్షిప్ డైరెక్టర్ జాహిద్ షేక్,వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఉషా, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, జే.ఎం.ఇండస్ట్రీస్ రామలింగేశ్వర్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఎం అరుణమ్మ, మెప్మ డిఎంసి వెంకటేశ్వర్లు, తదితరులు, పాల్గొన్నారు.

## బీచుపల్లి ఘాట్‌ను సందర్శించిన ఎస్ఐ

**అలంపూర్ డివిజన్ ఆగష్టు 26 (సాక్ష్యం న్యూస్)** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం బీచుపల్లి వినాయక నిమజ్జన ఘాట్ ను సందర్శించి అక్కడ కావాల్సిన ఏర్పాట్లను బారికేడ్స్, లైటింగ్ ఘాట్ కు వెళ్లే రోడ్డు గురించి సంబంధిత అధికారులతో కలిసి వాటి ఏర్పాట్లను పరిశీలించిన ఇటిక్యాల ఎస్ ఐ కె.రవి, వారి సిబ్బంది.



## వినాయక చవితి సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీలు





**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26 (సాక్ష్యం న్యూస్)** జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆమె ఒక ప్రకటనలు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అన్నారు.వినాయక చవితి జిల్లాలో శాంతి భద్రతలు కాపాడటం మా ప్రాధాన్యత. ప్రజలు పండుగను ఆనందంగా జరుపుకోవడానికి ప్రతి విభాగం సమన్వయంతో పనిచేస్తోంది. రద్దీ ప్రదేశాలు,పండుగ ప్రాంగణాలు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు లేదా 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలి. చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద సమస్యలకు దారితీయవచ్చు. అందువల్ల ప్రతి ఒక్కరూ భద్రతా చర్యలకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పండుగను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడానికి జిల్లా పోలీసులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు.

## ఆమె ఓ అవినీతి అనకొండ

**తాటకిలా అందరినీ తొక్కిపెట్టారు**

**డబ్బు సంపాదనే ధ్యేయంగా పరిపాలన**

**మంత్రులను కూడా లెక్కచేయని వైనం**

**ఓ ఐఎఎస్ అధికారి అంటూ భూమన వీడియో విడుదల**

తిరుపతి,ఆగస్ట్26(సాక్ష్యం): వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో అవినీతికి పాల్పడి అరెస్టు అయిన ఓ మహిళా అధికారిణపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యాలు చేశారు. ఆమె అవినీతిలో అనకొండ లాంటిదని తీవ్ర విమర్శలు గుప్పించారు. తిరుపతిలో టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై మంత్రి నారాయణ చేసిన కామెంట్స్ నేపథ్యంలో భూమన కరుణాకర్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఓ వీడియోను విడుదల చేశారు. సదరు అవినీతి అధికారి గతంలో మంత్రులను సైతం పూచికపుల్లలా చూసిందన్నారు. కనీసం తన శాఖకు సంబంధించిన మంత్రులను కూడా లెక్క చేయదంటూ ఆమె తీరును తప్పుపట్టారు. ఆమెకు డబ్బులు సంపాదించడమే తప్ప ఎలాంటి నైతిక విలువలు లేని అధికారని, తాటకి లాగా కింది స్థాయి అధికారుల పట్ల వ్యవహరించారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలో తాము రోడ్లు వేస్తున్న సమయంలో అ అధికారి టీడీఆర్ బాండ్ల ద్వారా వందల కోట్లు కొట్టేయాలనే ప్లాన్ వేస్తే దానిని తాము అడ్డుకున్నామని, ఇది తట్టుకోలేక ఆమె నెల్లూరు జిల్లా నేతలకు తాము రెండు వేల కోట్లు దోచుకున్నా మంటూ ప్రచారం చేయించిందన్నారు. ఆ అధికారి గత 35 ఏళ్లుగా ఎక్కడ పనిచేసినా అవినీతికి పాల్పడుతూ వందల కోట్లు దోచుకుందని ఆరోపించారు. మీ అవినీతి గురించి మాకు బాగా తెలుసు అని అత్యున్నత న్యాయస్థానం సైతం ఆమె గురించి వెటకారంగా చెప్పిందన్నారు. రోజూ ఆమె ధరించే చీర లక్షన్నర రూపాయలు అని.. 50 లక్షల రూపాయలకంటే విలువైన విగ్గులు ఆవిడకు 11 ఉన్నాయి అని.. ఒక్కో రోజు ఒక్కో విగ్గుతో దర్శనమిస్తుంటారంటూ భూమన సంచలన వ్యాఖ్యలు చూశారు. వైకాపా హయాంలో ఆ అధికారిణి పురపాలక శాఖ బాధ్యతలను పర్యవేక్షించారు. తన శాఖ మంత్రులను సైతం లెక్కచేయలేదు. డబ్బు సంపాదించడమే తప్ప.. ఏ నైతిక విలువలూ లేని మనిషి. ఒక్క మాటలో చెప్పాలంటే ఓ తాటకిలా కింది అధికారుల పట్ల ఆమె వ్యవహరించారని భూమన తీవ్ర విమర్శలు చేశారు.

## ఐపిఎస్ సంజయ్‌కు ఎసిబి కోర్టు రిమాండ్

పివి సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు

విజయవాడ,ఆగస్ట్26(సాక్ష్యం): ఐపీఎస్ అధికారి సంజయ్‌కు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. వచ్చే నెల 9 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. నాలుగు వారాల్లో లొంగిపోవాలని సంజయ్‌ను గతంలో సుప్రీంకోర్టు ఆదేశించింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలతో మంగళవారం ఆయన ఏసీబీ కోర్టులో లొంగిపోయారు. అగ్నిమాపక, సీఐడీ డీజీగా ఉన్నప్పుడు సంజయ్ అవకతవకలకు పాల్పడ్డారంటూ గతంలో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఇదిలావుంటే ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను వచ్చే ఏడాది ఫిబ్రవరి 24 వరకు పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ పర్యటనలకు వెళ్లారన్న అభియోగాలు నిరూపణ కావడంతో ఆయన్ను ఇప్పటికే ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మరో రెండు రోజుల్లో సస్పెన్షన్ గడువు ముగియనుండటంతో రివ్యూ కమిటీ- సమీక్ష నిర్వహించింది. అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగంపై సునీల్‌కుమార్‌పై ఏసీబీ విచారణ కొనసాగుతోంది. మరోవైపు గతంలో అప్పటి ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణరాజును వేధించిన కేసులోనూ గుంటూరు నగరపాలెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సస్పెన్షన్ ఎత్తివేస్తే సాక్ష్యాధారాలు, దర్యాప్తును ప్రభావితం చేస్తారని రివ్యూ కమిటీ- నివేదించింది. దర్యాప్తు కీలక దశలో ఉన్నందున సస్పెన్షన్ పొడిగించాలని సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు సస్పెన్షన్ ఆదేశాలను పొడిగిస్తూ సీఎస్ విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

అధికారులను అప్రమత్తం చేసిన హోంమంత్రి

విశాఖపట్నం,ఆగస్ట్26(సాక్ష్యం): బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. భారీ వర్షాలంటే వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తరాంధ్రలో పలు చోట్ల ఇప్పటికే వర్షాలు కురుస్తుండటంతో హోం మంత్రి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో దిశా నిర్దేశం చేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ప్రమాదకర హోర్డింగ్‌లు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలపై మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడం కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున సముద్రంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచించారు. ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకైనా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

## బిజెపి అంటే చంద్రబాబు, జగన్, పవన్ !

ఒంగోలు,ఆగస్ట్26(సాక్ష్యం): బీజేపీ అంటే బాబు (చంద్రబాబు నాయుడు), జగన్ (వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పవన్ (పవన్ కల్యాణ్) అంటూ సెటైర్లు వేశారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.. ప్రకాశం జిల్లా పర్యటనలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు విషయంలో ఆ పార్టీలపై మండిపడ్డారు.. ఇక, వైసీపీ ఆవిర్భావం తర్వాత బీజేపీకి ఒక్కసారి కూడా వ్యతిరేకంగా ఓటు- వేయలేదు.. బీజేపీ ప్రవేశపెట్టిన బిల్లులన్నింటికీ వైసీపీ ఓటు- వేసిందని దుయ్యబట్టారు.. మరోవైపు చంద్రబాబు బీజేపీకి ఒకసారి దూరమై తిరిగి దగ్గరయ్యాడని.. రాష్ట్రంలో ఉన్న టీ-డీపీ, జనసేన, వైసీపీ.. బీజేపీకి మద్దతుగా ఉన్నాయని మండిపడ్డారు.

# మారుతున్న కాలానుగుణంగా బ్యాంకర్లు మారాలి

**రైతులు,ప్రజలకు రుణాల విషయంలో తీరు మార్చుకోవాలి**

**ప్రజలను నియంత్రించేలా బ్యాక్ పాలసీలు ఉండరాదు**

**స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీట్‌లో సిఎం చంద్రబాబు**



అమరావతి,ఆగస్ట్26(సాక్ష్యం): రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చిందని. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని.. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని తెలిపారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిఉందని చెప్పారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమైంది. 231 ఎస్ఎల్‌బీసీలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశం పైనా చర్చించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉంది. కేంద్రం.. జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చింది. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజలను నియంత్రించ కూడదన్నారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాల్ విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా తయారవుతుంది. ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కాదు. పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల కోసమే ఆలోచిస్తా. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలని చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలు, రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలపై అధికారులతో చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చలు జరిపారు. ఎస్ఎల్ బీసీ సమావేశాలు.. రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని సూచించారు. రొటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, ఇండికేటర్లు కూడా రొటీన్‌గా మారుతున్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని అధికారులకు సూచించారు. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుందన్నారు. ఈ క్రమంలోనే ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరని, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావని వ్యాఖ్యానించారు. పేదలు- ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి తాను ఆలోచన చేస్తున్నట్లు- తెలిపారు. ఓ దశలో సంపద సృష్టి కోసం, పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగానన్నారు. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. సిఎస్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత గణేశ్ విగ్రహాల తయారీ

**ఎకోఫ్రెండ్లీ వినాయక ప్రతిమలతో రికార్డు నమోదు**

**వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేరు నమోదు**

**అభినందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**



విజయవాడ,ఆగస్ట్26(సాక్ష్యం): ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర మాసోత్సవాల్లో రెండు ప్రపంచ రికార్డులు సొంతం చేసుకున్న ఎన్‌టీఆర్ జిల్లా కొత్త ఉత్సాహంతో ముందుకు కదిలి పర్యావరణహిత గణేష్ చతుర్థిని జరుపుకునేలా ప్రజలను ప్రోత్సహిం చేందుకు సరికొత్త ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. అయిదువేల పర్యావరణహిత మట్టి ప్రతిమల తయారీని లక్ష్యంగా నిర్దేశించుకోగా 7,730 ప్రతిమల తయారీతో రికార్డును కైవసం చేసుకుంది. గతంలో మహారాష్ట్రలో 4,464 ఎకోఫ్రెండ్లీ వినాయక ప్రతిమలతో రికార్డు నమోదుకాగా.. మంగళవారం జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో చేసిన ప్రయత్నం కొత్త రికార్డును లిఖించినట్లు- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ భారత దక్షిణాది జాయింట్ సెక్రటరీ డా. యు.ఇలియాజర్ ప్రకటించారు. ఈ రికార్డు సాధనకు కృషిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు- పేర్కొని రికార్డు సాధించినందుకు సర్టిఫికెట్‌ను, పతకాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు అందజేశారు. మెగా ఈవెంట్ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పర్యావరణంపట్ల బాధ్యతను గుర్తుచేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. గణేష్ ఉత్సవాల్లో ప్రతి అంశానికీ ఓ ప్రత్యేకత ఉందని.. ప్రజలు ఒకవైపు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూనే మరోవైపు పండగలను పర్యావరణహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మండపాల ఏర్పాటుకు ఉచితంగా అనుమతులతో పాటు- ఉచితంగా కరెంటును రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతోందని.. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవ కమిటీలు, మండపాల నిర్వాహకులు పండగ పవిత్రతను కాపాడుకుంటూ కార్యక్రమాలు నిర్వహించాలని.. ఇందుకు స్వీయ క్రమశిక్షణ అవసరమని సూచించారు. గణేష్ విగ్రహాల తయారీకి ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులు ఉపయోగించడం వల్ల ప్రకృతి వనరులు కాలుష్యానికి గురవుతాయని.. కేన్సర్ కేసులు పెరగడానికి కాలుష్యం కూడా కారణమని పేర్కొన్నారు. ఓ గొప్ప అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేసిన వినూత్న ప్రయత్నం రికార్డు సాధనకు తోడ్పడిందని.. ఇందుకు జిల్లా అధికార యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు- మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ అంటేనే వైబ్రెంట్ నగరమని.. చెత్త రహిత నగరం కేటగిరీలో నగరానికి సెవెన్ స్టార్ రేటింగ్ లభించిందని.. ప్రజా చైతన్యం, సమష్టి కృషివల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. పర్యావరణ, ఆధ్యాత్మిక శోభతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకుందామని.. మండపాల వద్ద స్వచ్ఛతకు ప్రాధన్యమివ్వాలని సూచించారు. త్వరలో జరిగే విజయవాడ ఉత్సవ్‌ను ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్టుగా ఇతర జిల్లాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేలా నిర్వహించనున్నట్లు- వివరించారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇది పర్యావరణంపట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చే ఓ గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపట్ల ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండాల్సిన అవసరముందని.. పర్యావరణ పరిరక్షణతో నగరాన్ని, రాష్ట్రాన్ని దేశాన్ని కాపాడుకుందామని పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య మాట్లాడుతూ ఇంతమంది ప్రకృతి ప్రేమికులు ఒక్కచోట చేరి పర్యావరణ పరిరక్షణపై ప్రజలను జాగృతం చేయడం ఆనందం కలిగిస్తోందని పేర్కొన్నారు. విశాఖపట్నం, విజయవాడలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు సమష్టిగా కృషిచేస్తున్నామని అన్నారు. నగరంలోని ఆటోనగర్‌లో కూడా కాలుష్యాన్ని తగ్గించేందుకు గౌరవ ప్రజాప్రతినిధుల సహకారంతో కృషిచేయనున్నట్లు- తెలిపారు. కృష్ణమ్మ కాలుష్యానికి గురికాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతా లక్ష్యాలను చేరుకునేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని.. వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి ప్రతిమలను పూజించి ప్రకృతి శోభతో ఆధ్యాత్మిక వాతావరణంలో పండగను జరుపుకునేలా ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు- తెలిపారు. 20 పాఠశాలలు, కళాశాలలతో పాటు- దాదాపు 20 వరకు వివిధ అసోసియేషన్ల భాగస్వామ్యంతో కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), వీఎంసీ సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు- వెల్లడించారు. సీడ్ గణేష్.. క్లే గణేష్ ప్రతిమలతో రికార్డును సొంతం చేసుకున్నట్లు- తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు- పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు ఎలాంటి రుసుము లేకుండా అనుమతులు మంజూరు చేయడం జరుగుతోందని.. ఇందుకు ప్రత్యేక యాప్ అందుబాటులో ఉన్నట్లు- తెలిపారు. శబ్ద కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని పండగ జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పీసీబీ ఈఈ ఇ.శ్రీనివాసరావు, వీఎంసీ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

# బంగాళాఖాతంలో బలపడనున్న అల్పపీడనం

తెలుగు రాష్ట్రాలకు వర్ష హెచ్చరికలు

అమరావతి,ఆగస్ట్26(సాక్ష్యం): వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాల వెంబడి అల్పపీడనం ఏర్పడిందని.. ఇది రాబోయే రెండు రోజుల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదిలి మరింత బలపడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు (ఐ।శా శ) కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు. మరోవైపు.. తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు- భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసరాల్లో ఒడిశా వెస్ట్ బెంగాల్ తీరాలకు సమీపంలో ఉపరితల ఆవర్తనం కొనసాగిందని.. దీని ప్రభావంతో మంగళవారం ఉదయం అదే ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల చక్రవాత ఆవర్తనం సగటు- సముద్ర మట్టం నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తువరకు కొనసాగుతూ.. ఎత్తు పెరిగే కొద్ది నైరుతి దిక్కుకు వాలి ఉందని తెలిపారు. ఈ అల్పపీడనం రాగల రెండు రోజుల్లో వాయువ్యదిశలో కదిలి మరింత బలపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రుతుపవన ద్రోణి ఈరోజు గంగానగర్, శిరసా, ఆగ్రా, బండ, సిద్ధి, సంబల్పూర్, వాయువ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఉన్న అల్పపీడన ప్రాంతం కేంద్రం, ఆ తర్వాత తూర్పు ఆగ్నేయ దిశలో తూర్పు, మధ్య బంగాళాఖాతం వరకు సగటు- సముద్రం మట్టం నుంచి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపారు. రేపు(బుధవారం), ఎల్లుండి(గురువారం) రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వివరించారు. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఈరోజు, రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఉరుములు, మెరుపులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు పేర్కొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడే మట్టి విగ్రహాలను పూజించాలి

మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ బాబు




**కోదాడ ఆగస్టు 26 (సాక్ష్యం )** మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన నివాసంలో 500 మట్టి విగ్రహాలను పట్టణ ప్రజలకు పంపిణీ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడారు పట్టణంలో మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు అన్ని జాగ్రత్తలు పాటించి పూజలు జరుపుకోవాలని అన్నారు. మాజీ వార్డ్ కౌన్సిలర్ టిపిరిశెట్టి రాజు కాజా గౌడ్ ఒంటి పులి రమా శ్రీనివాస్ ఎర్రవరం సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకులు రావిళ్ళ కృష్ణారావు లైటింగ్ ప్రసాద్ నెమ్మాది దేవమణి ప్రకాష్ బాబు మేకపోతుల సత్యనారాయణ గంధం పాండు ఆర్ వెంకటేశ్వరరావు గోల్డ్ షాప్ రమేష్ పారా వెంకటేశ్వరరావు మల్లు నాగిరెడ్డి తోకల విజయ చామర్తి బ్రహ్మం వేమూరి విద్యాసాగర్ పాల్గొన్నారు.

## ట్రినిటీ స్కూల్లో ఘనంగా ముందస్తు వినాయక చవితి వేడుకలు






**చౌటుప్పల్, ఆగస్టు 26 (సాక్ష్యం)** పట్టణ కేంద్రంలోని ట్రినిటీ స్కూల్లో ఘనంగా ముందస్తు వినాయక చవితి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వినాయకుని ఆకారంలో కూర్చుని ప్రదర్శించిన ప్రతిరూపం ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు మట్టితో తయారు చేసిన వినాయకుని ప్రతిమను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలను కాకుండా మట్టి వినాయకులను మాత్రమే పూజించాలని సూచించారు. వినాయక చవితి పండుగ పర్యావరణంతో ముడిపడి ఉందని, పూజలో ఉపయోగించే పత్రిలో వివిధ రకాల ఔషధ మొక్కలు ఉంటాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్‌ను నిషేధించి, జూట్ బ్యాగులను వాడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ఉపాధ్యాయులు అనూష, చందన, జ్యోతి, రత్న, భార్గవి, సింధు, శిరీష, అనసూయ, లావణ్య, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

### మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా

## పనిచేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, కానాజిగూడ ఆగస్టు 26 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో, వెంకటాపురం డివిజన్ పరిధిలోని కానాజిగూడ కల్వర్టు (బ్రిడ్జి) నిర్మాణ పనులను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈరోజు పరిశీలించారు. రూ: 2.3 కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న బ్రిడ్జిని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తేస్తామని తెలిపారు. స్థానిక కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీవాసులతో కలిసి జరిగిన ఈ సందర్శనలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిడ్జి కోసం నిధులను పొందేందుకు చాలా కృషి చేశాం. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేశాం. కొద్ది రోజుల్లోనే ఈ బ్రిడ్జి పూర్తయ్యి, స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నాం అని చెప్పారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సబితా, అనిల్ కిషోర్ గౌడ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, మేకల రాము యాదవ్, అమీనుద్దీన్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, మోసిన్, శ్రీనివాస్, సురేష్, శరణగిరి, యాదగిరి గౌడ్, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, వాసు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగూర్ గ్రామం అవమాన పడుచున్న రాజకీయ కార్యకర్తలు



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం సింగూర్ గ్రామం పార్టీకి రాజకీయ పార్టీల కార్యకర్తలే వెన్నుముక లాంటివాళ్ళు మరే ఇలాంటి కార్యకర్తలు ఎమ్మెల్యేలు గానీ మంత్రులు గాని కార్యకర్తలు చాలా కష్టపడి తన ప్రాణాన్ని అంకితం కొరకు ఒకరు కొట్లాడుకొని గెలిపియడం జరుగుతుంది. అలాంటి గెలిచిన నాయకుడు ఈ యొక్క కార్యకర్తలు గురించి పట్టించుకోవడం లేదు చాలా సంవత్సరాలుగా నేను గమనిస్తున్న 92లో నేను ఒక సొసైటీగా ఏర్పడి పోటీ చేసిన గెలిపించిన బాధపడ్డ గెలిచిన తర్వాత ప్రతి కార్యకర్తకు ఎదురయ్యేది కచ్చితంగా గెలిచిన నాయకుడు వాళ్ళకి ఎలాంటి పనులు చేయడు అన్ని అక్కడ ఇక్కడ చెప్పి ఇప్పుడు పెద్ద డబ్బు ఉన్నోళ్లకు మళ్ల కూడా పెత్తందారులకే అవతల పార్టీలు ఉన్నా సరే జాయిన్ చేసుకొని అన్ని కాంట్రాక్టులు గాని పనులు గాని వాళ్లు వాళ్ళకి ఇచ్చుకుంటారు. సామాన్యమైన కార్యకర్తలను యువ నాయకులను యువ కార్యకర్తను పనిచేసుకుంటూ కూడా అనవసరంగా రాజకీయంలో కొచ్చి కార్యకర్తలుగా మారి వాళ్ళ జీవితాలు నష్టపోతుని నా అనుభవంలో తెలిపినారు.

### గణపతి విగ్రహాలను పంపిణీ

## చేసిన కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**సికింద్రాబాద్, ఆగస్టు 26 (సాక్ష్యం)** నాచారం డివిజన్‌లో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పాల్గొని డివిజన్ వాసులకు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు సాయి జెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, రామచందర్, శ్రీను, సాయి దేవ్, యాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

### వినాయకుని మట్టి ప్రతిమలను

## పంపిణీ చేసిన పుర కమిషనర్



**చిట్యాల ఆగస్ట్ 26(సాక్ష్యం)** చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నాడు వినాయకుడి మట్టి ప్రతిమలను పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను అనంతరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాల ప్రతిష్ఠించాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారు చేసిన విగ్రహాలు వాడటం వలన పర్యావరణ కాలుష్యం జరుగుతుందని కాబట్టి అందరూ మట్టి విగ్రహాలే ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో వినాయక చతుర్థి జరుపుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్,పుర ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### స్కూల్ విద్యార్థులతో

## మట్టి వినాయకుల తయ్యారి పై పోటీలు




**నారాయణ ఖేడ్ ఆగష్టు 26( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ పరిధిలోని 14 గురుకులాలు,34 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మట్టి వినాయకుల తయారిపై పోటీలు నిర్వహించారు. అందులో ఆకర్షనీయమైన, జీవకళ ఉట్టిపడే విధంగా తయారుచేసిన మట్టి గణపతుల ప్రతిమలకు ప్రశంస పత్రాలు,స్టీల్ నీళ్ల బాటిల్,టిఫిన్ బాక్స్,జూట్ బ్యాగులను విద్యార్థులకు మండలానికి ఒకటి చొప్పున ఖేడ్ సబ్ కలెక్టర్ ఎన్.ఉమాహారతి మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అందజేశారు.

## మండల ప్రజలకు

### వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన

## తాజా మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు అని శివంపేట



మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా మీ మీ గ్రామాల్లోని పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు జాగ్రత్త తీసుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు.

## మట్టి గణపతులనే పూజించాలి

– మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి




**సికింద్రాబాద్, ఆగస్టు 26 (సాక్ష్యం)** మట్టి గణపతి విగ్రహ ప్రతిమలను పూజించాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు వినాయక చవితిని పురస్కరించుకుని మంగళవారం తార్నాక చౌరస్తాలోని గణపతి దేవాలయం వద్ద మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్తీక రెడ్డి మాట్లాడుతూ మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లి కంటి వీరన్న, కొన్నే సంపత్, శ్రీనివాస్ చారి, చరణ్, బిక్షపతి, మాడ ప్రమోద్, భూపాల్ రెడ్డి, లడ్డు, సాయి, రాజ్ కుమార్, తిరుమల రాజు, మహిళా నాయకురాలు అనిత, అనూష సరోజ తదితరులున్నారు.

## మట్టి వినాయకులు పంపిణీ

**రామారెడ్డి ఆగస్టు 26 సాక్ష్యం న్యూస్** రామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి వినాయకులను అందరూ పూజించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తెలపడమైనది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్, ఎంఈఓ ఆనంద్ కుమార్, ఏపీఓ ధర్మారెడ్డి,హెచ్ఎం ఆనంద్ కుమార్, మరియు మండల కార్యాలయ సిబ్బంది. పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బీజేపీ పార్టీలో పలువురి చేరిక

**ఖానాపురం ఆగష్టు 26( సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలం కొడ్తిమాటు తండాకి చెందిన వివిధ



పార్టీలకు చెందిన యువకులు భూక్యా రాజేందర్ ,భూక్యా చరణ్,భూక్యా వంశీ,భూక్యా రాహుల్,గుగులోత్ ప్రశాంత్,భూక్యా నవీన్,గుగులోత్ తరుణ్ బూత్ అధ్యక్షులు గుగులోత్ సతీష్,గుగులోత్ వెంకన్న ఆధ్వర్యంలో,మండల అధ్యక్షులు రాధారపు అశోక్ అధ్యక్షతన బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీతోనే సాధ్యమన్నారు. పార్టీలో చేరుతున్న వారందరికీ ధన్యవాదాలు అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులుగా చేసి వారిని రాజకీయంగా ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొడియాల యాకస్వామి,మండల ప్రధాన కార్యదర్శి కలకోటి సహదేవ్,బానోత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్ ఇన్స్ పెక్టర్ నాగయ్యపై శాఖపరమై చర్యలు తీసుకోవాలి

**చెన్నారావుపేట ఆగష్టు26(సాక్ష్యం న్యూస్ ) :** విధుల పట్ల నిర్లక్ష్యం కారణంగా తండా వాసులం చీకట్లో గడపాల్సి వచ్చిందని అందుకు కారణమైన ట్రాన్స్ కో ఇన్స్ పెక్టర్ నాగయ్య పై శాఖపరమై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ చెన్నారావుపేట మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ చెన్నారావుపేట మండలం చెరువుకొమ్ము తండ గ్రామంలోని బోడ తండాలో ట్రాన్స్ ఫార్మర్ వద్ద సోమవారం రాత్రి మెయిన్ లైన్ తీగ తెగి పడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి చీకటి మయం అయింది. తండా వాసుల సమాచారం మేరకు బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద పరిస్థితిని పరిశీలించారన్నారు. ఈమేరకు మురళినాయక్ ట్రాన్స్ కో లైన్ ఇన్స్ పెక్టర్ నాగయ్య కు పోన్ లో సమాచారం ఇవ్వగా మీరు చెప్పగానే రావాలా.. మాకు పర్సనల్ పనులు ఉండవా.. అని తాను నోటికి వచ్చినట్లు దురుసుగా మాట్లాడినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయి రాత్రి వేళలో ఇబ్బందులు పడుతున్నామని చెబితే లైన్ మెన్ వచ్చేదాకా ఆగాలి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని తెలిపారు. లైన్ మెన్ చేసిన అలసత్వానికి తండావాసులందరం చీకట్లో బిక్కుబిక్కుమంటు గడపాల్సి వచ్చింది. ఈ వర్షాకాలంలో ఎటు నుంచి ఏ విషపురుగు వస్తుందో అని భయం గుప్పిట్లో చిమ్మ చీకట్లో ఉండి పోయినట్టు తెలిపారు. ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు విద్యుత్ లైన్ ఇన్స్ పెక్టర్ నాగయ్య పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తండావాసులు కోరారు.

## తార్నాక డివిజన్ సమస్యలను

## పట్టించుకునే నాయకుడు లేరు: ఆలకుంట హరి

**సికింద్రాబాద్, ఆగస్టు 26 ( సాక్ష్యం)** తార్నాక డివిజన్ లోని సమస్యలు ఎక్కడి అక్కడే ఉన్నాయిఅని ఆలకుంట హరి బీఆర్ఎస్ గ్రేటర్ యూత్ ప్రసిడెంట్ అన్నారు. తార్నాక డివిజన్ ను పట్టించుకునే నాధుడు లేకుండా పోయారు, ఇక్కడ నుంచి గెలిచి డిప్యూటీ మేయర్ ఐన శ్రీలత శోభన్ రెడ్డి విదేశాలు తిరగడానికి సమయం సరిపోతున్నదన్నారు. వారు నెలలో ఒకరోజు కూడా ఈ డివిజన్ పట్టించుకున్న పాపానికి పోలేదని ఆరోపించారు.కావున డివిజన్లో వర్షాలు కురుస్తూ చాలా ప్రాంతాల్లో కొన్ని పాత స్తంభాల వలన షార్ట్ సర్క్యూట్ వస్తున్నది అదే విధంగా ఎక్కడ చెత్త అక్కడే ఉన్నది, సానిటేషన్ వారు కూడా స్పందిస్తలేరు, దయచేసి ఇప్పటికైనా అధికారులు అందరూ ఈ సమస్యల పైన దృష్టి పెట్టాలని మీడియా ముఖంగా తెలియజేస్తున్నాను,నిన్న మాణికేశ్వర నగర్ లో స్థానికులు ఒక ఐరన్ పోల్ వల్ల వర్షము వచ్చినపుడల్ల షార్ట్ సర్క్యూట్ వస్తున్నదని ఆలకుంట హరికి తెలియజేశారు.వెంటనే స్పందించి ఐరన్ స్తంభని సందర్శించి సంబంధించిన ఎలక్ట్రికల్ ఏఈకి సమాచారం అందించారు,వెంటనే ఈ ఐరన్ స్తంభని మార్చి సిమెంట్ స్తంభం వేయాల్సిందిగా ఎఈ ని కోరారు.అలాగే ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పద్మారావు దృష్టికి తీసుకువెళ్లి వెంటనే మార్చే విధంగా చర్యలు చేపడుతామని స్థానికులకు ఆలకుంట హరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గండికోట నరసింహ, బోదాసు నాగరాజు, ఎంకేనగర్ కేసిఆర్, ఒర్సు ప్రసాద్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## బీజేపీ పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదులను

## ఘనంగా సన్మానించిన ఎంపీ రఘునందన్ రావు



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శిగా అశోక్ సాదుల ఎన్నికైన సందర్భంగా మొదటిసారిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం రఘునందన్ రావు గారు అశోక్ సాదుల ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేయాలని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో భారతీయ జనతాపార్టీ జెండాను ఎగరవేయాలని తెలియజేశారు. అనంతరం మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యత ఇచ్చినందుకు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, నాకు బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు గారికి, మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపీ నూతన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సంఘసాని సురేష్, రంజిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్, నారాయణ రెడ్డి, రాజేందర్, శంకర్ గౌడ్, జిల్లా కార్యదర్శులు భిక్షపతి, సత్యనారాయణ, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ సంగీత, కార్యాలయ కార్యదర్శి సాయి ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రమేష్ యాదవ్, మండల అధ్యక్షుడు నీలి నాగేష్ బీజేపీ నాయకులు నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆకుల సక్కుబాయి కుటుంబానికి ఆర్థిక సహాయం

## అందజేసిన పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేటమండల కేంద్రంలోని కొంతన్ పల్లి గ్రామానికి చెందిన ఆకుల పెద్ద వెంకటేష్ అత్తమ్మ ఆకుల సక్కుబాయి ఈరోజు ఉదయం మరణించడం జరిగింది ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి వారి కుటుంబానికి తన సొంత డబ్బులు అక్షరాల 5000 వేల రూపాలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, ఆకుల నరేందర్, ఆకుల శ్రీకాంత్, ఆకుల రాజు, ఎర్రబోయిన గోపాల్, రావెల్లి యాదగిరి, చెల్లి సత్తి, ఆకుల గణేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పంట పొలాలను వదిలేసి రోడ్డెక్కి
# ధర్నా చేస్తున్న శివంపేట మండల రైతన్నలు



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** యూరియా కోసం తెల్లవారుజాము నుంచే రైతులు, మహిళా రైతులు వందల సంఖ్యలో బారులు తీరారు. యూరియా రాదని తెలుసుకున్న రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివ్వంపేట వ్యవసాయ సహకార సంఘం ముందు ఆందోళన చేసి నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. 40 నిమిషాల పాటు చేసిన రాస్తారోకోతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది నచ్చజెప్పిన రైతులు వినకపోవడంతో స్థానిక ఎస్ఐ మధుకర్ రెడ్డి చేరుకుని అధికారులతో మాట్లాడి రేపు యూరియా వస్తాదని రైతులకు తెలపడంతో రైతులు రాస్తారోకోను విరమింపజేశారు. ఈ సందర్భంగా రైతులు, మహిళా రైతులు మాట్లాడుతూ.. వేసిన పంటలకు సమయానికి యూరియా వెయ్యకపోతే దిగబడితో పాటు పంట నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనులన్నీ వదులుకొని యూరియా కోసం గంటలకు కొద్ది సమయం కేటాయించి క్యూ లైన్ లో నిలుచుండి మేము పడే బాధ ప్రభుత్వం అధికారులకు కనిపియడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం, అధికారులు స్పందించి యూరియా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

## ఎస్ఎల్ఎన్ కుటుంబ సభ్యులకు
# వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు

**సాక్ష్యం న్యూస్, శివంపేట.** వినాయక చవితి పర్వదినాన ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై, మరియు ఎస్ ఎల్ ఎం ప్రాపర్టీస్ ఎండి జలగం రాకేష్ గణపతి దేవుని కోరుకుంటున్నాము అని అన్నారు. కస్టమర్లకు శ్రేయోభిలాషులకు అసోసియేట్ మిత్రులకు కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా వినాయక చవితి శుభాకాంక్షలు అని ఆ గణపతి దేవుని ఆశీర్వాదం అందరి పైన ఉండాలని ఆ దేవుని కోరుకుంటున్నాము అని అన్నారు.



## మండల స్థాయి టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత



**చిట్యాల ఆగస్టు 26(సాక్ష్యం)** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నల్గొండ జిల్లా తరపున చిట్యాల మండల స్థాయి టోర్నమెంట్ సెలక్షన్స్ చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు భోజనం, ఆటలలో విజేతలకు బహుమతులు ఎద్దుల రఘుపతి రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏఓ యోగేంద్రనాథ్, మండల విద్యాధికారి సైదా నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీధర్, విద్యా కమిటీ మాజీ వైస్ చైర్మన్ నీలకంఠ నరేష్, ఉపాధ్యాయులు లుకేందర్ రెడ్డి, రాధా, యశోదరెడ్డి, కైలాస్, లచ్చిరెడ్డి, యాదగిరిరెడ్డి, రవీందర్ విజయలక్ష్మి, యుగేందర్ రెడ్డి, పిడిలు బ్రహ్మయ్య, శ్రీదేవి, జానకి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందుల బీభత్సం..
# రైతు కష్టపడి పండించిన మొక్కజొన్న నాశనం

– శాశ్వత పరిష్కారం, నష్టపరిహారం మంజూరు చేయాలంటూ రైతుల డిమాండ్



**రాజంపేట ఆగస్టు 26 (సాక్ష్యం న్యూస్)** రాజంపేట మండల కేంద్రానికి చెందిన రైతు కే. అయూబ్ హుస్సేన్ (తండ్రి: కె. ముంతాజ్ హుస్సేన్) తన వ్యవసాయ భూమి సర్వే నంబర్ 535లో మొక్కజొన్న పంటను కష్టపడి సాగు చేశాడు. అయితే గుంపులుగా దూసుకొచ్చిన అడవి పందులు 20 గుంటల విస్తీర్ణంలో ఉన్న మొత్తం పంటను ధ్వంసం చేశాయి. ఈ ఘటనపై రైతు అయూబ్ హుస్సేన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "అడవి పందుల దాడి నుంచి రక్షణ కల్పించాలని ప్రతి సంవత్సరం వ్యవసాయ అధికారులకు, ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం లభించలేదు" అని వాపోయారు. పంట నష్టంతో పాటు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనీ, తక్షణమే పంట రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. "పందులను తరిమికొట్టడానికి రైతులు ఎన్నో మార్గాలు ప్రయత్నిస్తున్నప్పటికీ, శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ముందడుగు వేయాలి. అలాగే, నష్టపోయిన మొక్కజొన్న పంటకు నష్టపరిహారం మంజూరు చేయాలి" అని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## మా దరఖాస్తుల సంగతేంటి..?
# తహసీల్దార్ రేణుక చౌహాన్‌ను నిలదీసిన లబ్ధిదారులు

**గాంధారి, ఆగస్టు 26 (సాక్ష్యం న్యూస్)** గాంధారి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు మంగళవారం రోజు దళితులు, గిరిజనులు ఆందోళనకు దిగారు. భూభారతి పథకంలో దరఖాస్తులు పెట్టుకున్న తమ ఫైళ్ళు ఏ స్థితిలో ఉన్నాయో తెలియజేయాలని వారు తహసీల్దార్ రేణుక చౌహన్ ను నిలదీశారు. మతుసంగం శివారులోని సర్వే నంబర్లు 119, 175లో 60 ఎకరాల భూమిను గత పదిహేనేళ్లుగా 45 మంది కుటుంబాలు సాగు చేసుకుంటున్నారని వారు వివరించారు. అయితే అక్కడి భూస్వాములు అక్రమంగా భూమిని కబ్జా చేసి పామాయిల్, వరి పంటలు వేసుకుంటున్నారని ఆరోపించారు. మేము కాస్తులో ఉన్నామని చెప్పుకోవడం కోసం ఇది ఒక కొత్త డ్రామా ఆడుతున్నారు. ప్రభుత్వ అధికారులు కూడా భూస్వాములకే తోడవుతున్నారు. దళిత%–%గిరిజనులను మాత్రం పక్కనబెడుతున్నారు" అని సిపిఎం నాయకులు విమర్శించారు. సర్వే చేయాలంటే భూమి సాగు చేసుకుంటున్న దళితులను పిలవకుండా, భూస్వాములకే నోటీసులు పంపడం అన్యాయమని వారు మండిపడ్డారు. "భూమి ఉన్న వారికి భూమి అంటున్నారు. కానీ భూమిలేని దళిత%–%గిరిజనులకు మాత్రం ఏ సాయం అందడం లేదు" అని అన్నారు. తక్షణమే పూర్తి స్థాయి సర్వే చేసి మా భూములు మాకు అప్పగించాలి" అని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోతిరాం నాయక్, గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి ప్రకాష్, మధు, కిషన్ రావు, రాములు, సాయిలు, చందర్, సంఘవ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

## ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండలం కేంద్రంలోని దొంతి గ్రామ వాస్తవ్యులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా తన సొంత నిధులతో గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి మట్టి వినాయకుల ప్రతిమలను గ్రామ ప్రజలకు అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా సుమారుగా 500 మట్టి విగ్రహాలను తయారు చేయించి గ్రామస్తులకు అందించడానికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం, పాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకులను ప్రతిమలను వాడం వల్ల చెరువులో నిమజ్జనం చేయడంతో చెరువులో ఉండే చాపలు, నీరు కలుషితమై, అనేక వ్యాధులకు దారి తీస్తాయని, పర్యావరణం కలుషితం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మట్టి వినాయకుని పూజించే మొదటి పూజ్యుడైన వినాయకుని ఆశీస్సులు మన అందరి పై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మట్టి వినాయకుల ప్రతిమలను పంచునటువంటి శ్రీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ను శాలువతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఆధ్యాత్మిక, దేవచింతన కార్యక్రమాలను నిర్వహించడంలో శ్రీనివాస్ గుప్తా ముందుంటారని వారు అన్నారు. భవిష్యత్ రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను ఇలాగే కొనసాగించాలని శ్రీనివాస్ గుప్తాను అభినందించడం జరిగింది. అలాగే శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ దొంతి గ్రామంలోని ప్రధాన రహదారిని బాగు చేయాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది. రోడ్డు విషయంపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే రోడ్డు బాగు చేయిస్తానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, గొర్రె వెంకటరెడ్డి, దొంతి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు లాయక్, వంజరి రాహుల్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూగ జీవాలకు సేవ దైవానికి చేసినట్లే

– జిల్లా వెటర్నరీ వైద్యుల అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ శ్రీలక్ష్మి





**ఖానాపురం ఆగష్టు 26(సాక్ష్యం న్యూస్ ) :** మూగ జీవాలకు సేవ చేయడం అంటే దైవానికి చేసినట్లేనని వరంగల్ జిల్లా వెటర్నరీ వైద్యుల అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ .శ్రీలక్ష్మి అన్నారు. పశువైద్యశాల భాంజీపేట ఓఎస్ గా పనిచేసిన నూనెల కొమురయ్య పదవీ విరమణ సన్మాన మహోత్సవం ఖానాపురం మండల కేంద్రంలోని వారి స్వగృహం వద్ద జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వెటర్నరీ డాక్టర్ ఎస్ .శ్రీలక్ష్మి మాట్లాడుతూ మూగజీవాలు మానవుల వలె మాటలుమాట్లాడలేకపోయినా, అవి కూడా ప్రేమను, ఆప్యాయత కోరుకుంటాయన్నారు. మూగజీవాలకు ప్రేమతో అంకిత భావంతో సేవ చేయడమంటే ఎంతో అదృష్టం చేసి పుట్టాలన్నారు. అలాంటి పశువైద్యశాఖలో అంకితభావంతో 36సంవత్సరాలు మూగజీవాలకు వైద్య సేవలు అందించిన నూనెల కొమురయ్య ఎంతో అదృష్టవంతుడనే చెప్పవచ్చునన్నారు. పశువైద్యశాఖలో భాంజీపేట లో (ఓఎస్ ) ఆఫీస్ సబార్డినేటర్ గా అంకిత భావంతో విధులు నిర్వర్తించినందుకు ప్రభుత్వం నుంచి ఇటీవల ఉత్తమ అవార్డు ప్రసాంశపత్రం ను కొమురయ్య స్వీకరించడం జరిగిందని తెలిపారు. అతి తక్కువ వేతనం నుంచి పనిచేసిన కొమురయ్య మూగ జీవాల పట్ల ఆప్యాయత చూపాడు కాబట్టే ఇన్ని ఏండ్లుగా సేవలు అందించగలిగాడని కొనియాడారు. అనంతరం ఓఎస్ గా పదవి విరమణ పొందిన నూనెల కొమురయ్య –నీలమ్మ దంపతులను వెటర్నరీ వైద్యులు ,సిబ్బంది, బంధుమిత్రులు, పలువురు రాజకీయ నాయకులు ,బొకేలు అందించి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎడిఎ విహెచ్ డాక్టర్ బి.ఎన్ రెడ్డి , వెటర్నరీ వైద్యులు డా.ఎన్. రామ్ మోహన్ ,డా. ఆర్.వింధ్య ,డా. బి. సురేష్ డాక్టర్ ఎల్. శారద ,డా. బి. బాలాజీ,సిబ్బంది వినయ్ ,సుధీర్ మొగిలి ,వెంకన్న ,మాషు , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీ డబ్ల్యుజేఎఫ్ ) నేషనల్ కౌన్సిల్ మెంబర్ బి. మల్లేష్ ,పాత్రికేయులు వి.కిరణ్ ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలు విస్మరించి రాజకీయ యాత్రలా..?

– కాంగ్రెస్ పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఆగస్టు 26, (సాక్ష్యం న్యూస్) :** రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన యూరియా సమస్యను పక్కదారి పట్టించి సమస్య లేనట్లుగా సృష్టికరించి రాజకీయ యాత్రలు చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు సిగ్గుచేటని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం పెద్ది విడుదల చేసిన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూరియా కుంభకోణానికి పాల్పడుతోందన్నారు. మార్కెట్ ధర కంటే అధిక ధరకు నానో యూరియాను అమ్ముతూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా దోచుకుంటుందని విమర్శించారు. యూరియా అడిగిన రైతులపై కాంగ్రెస్ నాయకులు పిడుగులతో దండయాత్ర చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమో చెప్పాలన్నారు. రాష్ట్రంలో రైతులకు గడిచిన రబీ సీజన్ కు సంబంధించి ప్రభుత్వం ఇవ్వాల్సిన బోనస్ 1267 కోట్ల రూపాయలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 262 కోట్ల రూపాయల బోనస్ ఎగవేసి భోగస్ యాత్రలు చేయడం కాంగ్రెస్ పార్టీకి రైతులపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు. రైతులు కష్టాల్లో ఉంటే కాంగ్రెస్ పార్టీ హంగు ఆర్భాటాలతో విజయాత్రలు చేయడం దురదృష్టకరమన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల లో భాగంగా 2లక్షల రుణమాఫీ కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇచ్చిన హామీలపైన ఎగబెట్టిన రైతు భరోసా పైన ఎందుకు ప్రస్తావించడం లేదని ప్రశ్నించారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ప్రభుత్వం పేరుతో చేసిన పనులతో యాత్ర చేయడానికి భయం ఎందుకని స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈ రాజకీయ యాత్రలు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని విమర్శించారు. యూరియా కొరత పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి మోడీని ఎందుకు నిలదీయడం లేదని వారి ఇద్దరి మధ్య ఉన్న ఆంతర్యం ఏంటో ప్రజలకు వివరించాలన్నారు. యూరియా కొరత పైన కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్య ఉన్న లాలూచీ ఒప్పందం ఏంటని ప్రశ్నించారు. 52 సార్లు ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి ఒక్కరోజు కూడా రైతుల కోసం ఢిల్లీలో కేంద్ర మంత్రులను ప్రధానమంత్రిని కనీసం పత్రిక సమావేశం ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. యూరియా జాతీయ సమస్య అయితే పార్లమెంటులో ప్రతిపక్ష నాయకునిగా ఉన్న రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదన్నారు. యూరియా కోసం క్యూ లైన్ లలో నిలబడిన రైతులను అవమానిస్తున్న కాంగ్రెస్ మంత్రులు బిజెపి పార్టీని కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. . రైతులకు రైతు కూలీలకు కౌలు రైతులకు ఇచ్చిన హామీలు ఎగవేసి కాంగ్రెస్ పార్టీ బోగస్ యాత్రలు చేస్తుందని మండిపడ్డారు. యూరియా కొరత కాంగ్రెస్ పార్టీ సృష్టించిన కృత్రిమ కొరత మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు యూరియా కోసం క్యూ లైన్ లలో ఎందుకు నిలబడటం లేదు. వారికి యూరియా తో పని లేకుండానే పంటలు పండిస్తున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జిల్లాలో ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా చేపట్టి పూర్తి చేయలేదని ఒక్క ఎకరానికి కూడా అదనంగా సాగునీరు అందివ్వలేని అసమర్ధ కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి యాత్రలు చేసే అర్హత లేదన్నారు. ఎన్నికల సమయంలో 420 హామీలు, ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.

# గ్రామాలలో వినాయక ఉత్సవాల హంగామా



**మోర్తాడ్ ఆగస్టు 26 (సాక్ష్యం న్యూస్)** అత్యంత వైభవోపేతంగా ప్రతి ఏట జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలకు గ్రామాలలో హంగామా కనిపిస్తోంది. వినాయక చవితిని బుధవారం పురస్కరించుకుని ప్రారంభమయ్యే ఉత్సవాలు 9 రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించేందుకు గణేష్ మండళ్లు సిద్ధమవుతున్నాయి. గడిచిన వారం రోజులుగా భాజా భజంత్రీలు భజనలతో వినాయక విగ్రహాలను గణేష్ మండళు గ్రామాలకు తరలించాయి. జాతీయ రహదారులపై గ్రామీణ రహదారులపై ఎటు చూసినా శోభాయాత్రల దృశ్యాలే కనిపించాయి. ఈసారి ఎక్కువగా గ్రామాలలో భారీ గణేష్ ని విగ్రహాలే దర్శనమిస్తున్నాయి. 6 నుండి 25 ఫీట్ల ఎత్తు వరకు గణేష్ విగ్రహాలు వస్తుండడంతో ట్రాన్స్కో అధికారులు దగ్గరుండి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఏర్పాటు చేస్తున్నారు. అన్ని మండల కేంద్రాల్లోనూ గ్రామాల్లోనూ పోలీస్ శాఖ రెవిన్యూ శాఖ అధికారులు శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణం లో నిర్వహించాలని సూచించింది. దానికి తోడు ఆన్లైన్లో గణేష్ మండపాల వివరాలను నమోదు చేయించడంతో బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీస్ శాఖకు మార్గం సుగమమైంది.

**తొమ్మిది రోజులే ఉత్సవాలు**

ఇదిలా ఉండగా ఈసారి వినాయక నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులు మాత్రమే నిర్వహించుకోవాలని వేద పండితులు గ్రామ పౌరోహితులు సూచిస్తున్నారు. ఈనెల 27న ప్రారంభమయ్యే వినాయక నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 5 ఐదవ తేదీన నిమజ్జనం చేయాల్సి ఉంటుందని, ఇప్పటికే ప్రకటనలు జారీ చేశారు. వాస్తవానికి ప్రతి ఏటా వినాక నవరాత్రి ఉత్సవాలను గ్రామాలలో 11 రోజులపాటు నిర్వహించుకుంటూ వస్తున్నారు. అయితే ఈసారి సెప్టెంబర్ 7న చంద్రగ్రహణం వస్తున్న నేపథ్యంలో అంతకుముందే వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం పూర్తి కావాలని స్పష్టం చేస్తున్నారు. డీజే ల కోసమో మరి ఇతర అవసరాల కోసమో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని వాయిదా వేయవద్దని స్పష్టం చేస్తున్నారు. అయితే ఈసారి డీజే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదని, పోలీస్ శాఖ ఇప్పటికే గట్టిగా స్పష్టం చేసింది. ఈ నిర్ణయం పట్ల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం కూడా ఇలాగే ప్రకటన జారీ చేసినప్పటికిని చివరి క్షణంలో డీజే లకు అనుమతినివ్వడం జరిగిందని ఈసారి మాత్రం అలాంటి అవకాశాలు ఇవ్వవద్దని వారు కోరుతున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, భజనలు అర్చనలు గణపతి హోమాలు నిర్వహించుకోవడం ద్వారా ఆశించిన ఫలితాలు పొందవచ్చని, అన్ని విఘ్నాలను అధిగమించే శక్తిని స్వామి ప్రసాదిస్తాడని వేద పండితులు స్పష్టం చేస్తున్నారు.



# బంగారు పతకం కైవసం చేసుకున్న మీరాబాయి చాను

టోక్యో ఒలింపిక్స్ రజత పతక విజేత మీరాబాయి చాను కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్స్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో భాగంగా ఆమె సోమవారం మొత్తం 193 కిలోల (84 కిలోలు ం 109 కిలోలు) బరువును ఎత్తింది. టోటల్, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ రికార్డులను మీరాబాయి చాను బద్దలు కొట్టింది. మహిళల 48 కిలోల విభాగంలో ఆమె ప్రథమ స్థానంలో నిలిచింది. 84 కిలోల తన ప్రారంభ స్నాచ్ ప్రయత్నంలో మీరాబాయి కాస్త అసౌకర్యానికి గురైంది. ఆమె కుడి మోకాలిలో నొప్పి రావడంతో ఇబ్బందిపడింది. కానీ ఆమె తన పట్టువిడవకుండా రెండో ప్రయత్నంలో దీన్ని క్లియర్ చేసింది. అయితే 89 కిలోల మూడో ప్రయత్నంలో ఆమె విఫలమైంది. తదుపరి ప్రయత్నంలో ఆమె క్లీన్ అండ్ జెర్క్‌లో ఏకంగా 105 కిలోల బరువును ఎత్తింది. తరువాత దాన్ని109 కిలోలకు పెంచింది. అయితే 113 కిలోల చివరి ప్రయత్నాన్ని ఆమె పూర్తి చేయలేకపోయింది. అయితే టోటల్, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ రికార్డులను బద్దలుగొట్టిన ఆమె గోల్డ్‌ను కైవసం చేసుకుంది. మలేషియా క్రీడాకారిణి ఐరీన్ హెన్రీ 161 కిలోలు (73 కిలోలు ం 88 కిలోలు) ఎత్తి రజతం గెలుచుకుంది. వేల్స్ క్రీడాకారిణి నికోల్ రాబర్ట్స్150 కిలోలు ఎత్తి (70 కిలోలు ం 80 కిలోలు) కాంస్యం సాధించింది. 31 ఏళ్ల మీరాబాయి పారిస్ ఒలింపిక్స్‌లో ఆడిన తర్వాత 49 కిలోల విభాగం నుంచి దిగువకు వచ్చింది. అయితే ఇకపై ఈ విభాగం ఒలింపిక్స్‌లో కనిపించదు. మీరాబాయి చాను గత ఆగస్టులో పారిస్ ఒలింపిక్స్‌లో 4వ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఆమె మళ్లీ పోటీపడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 48 కిలోల వెయిట్‌లిఫ్ట్ విభాగంలో ఆమె ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్ సహా 2 కామన్వెల్త్ గేమ్స్ పతకాలు గెలుచుకుంది. అయితే ఆమె 2018 నుంచి ఈ విభాగంలో పోటీ పడలేదు. ఇంగ్లాండ్ వేదికగా 2022 ఆగస్టులో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను భారత్‌కు బంగారు పతకం అందించింది. 49 కిలోల విభాగంలో స్టార్ వెయిట్ లిఫ్టర్ 201 కేజీల బరువు ఎత్తి అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం సాధించింది. కాగా చానుపై హాలీవుడ్ స్టార్, 'థోర్' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన క్రిస్ హేమ్స్‌వర్త్ ప్రశంసలు కురిపించారు. ఇందుకు ఆమె యోగ్యురాలు అంటూ కొనియాడారు. పసిడి పతకం సాధించిన అనంతరం చాను ఇందుకు సంబంధించిన ఫొటోలను తన ట్విటర్ ఖాతాలో పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో బరువులు ఎత్తడాన్ని ఉద్దేశిస్తూ సౌరభ్ సిన్హా అనే యూజర్ ఆమె ట్వీట్‌ను ట్యాగ్ చేస్తూ, 'థోర్ తన సుత్తిని వదులుకునే సమయం వచ్చింది' అంటూ ట్వీట్ చేశాడు. దాన్ని క్రిస్ హేమ్స్‌వర్త్ ట్విటర్ ఖాతాకు ట్యాగ్ చేశాడు. కాగా దీనిపై హాలీవుడ్ స్టార్ స్పందిస్తూ, సిక్కింకు చెందిన చానును ప్రశంసించారు. 'ఆమె యోగ్యురాలు. కంగ్రాట్స్ సైఖోమ్. నువ్వో లెజెండ్' అంటూ ట్వీట్ చేశారు. థోర్ సినిమాల్లో ప్రత్యేకమైన సుత్తితో హేమ్స్‌వర్త్ కనిపించిన విషయం తెలిసిందే. ఆ సుత్తిని ఎత్తగల ప్రత్యేక శక్తులు అతడికే ఉంటాయి.

# ఆసియా కప్ కోసం జాబితా ప్రకటించిన 6 దేశాల జట్లు

సియా కప్ టోర్నీ ప్రారంభం కావడానికి ఇంకా 2 వారాల సమయం మాత్రమే ఉంది. సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీలో మొత్తం 8 ఆసియా జట్లు పాల్గొంటాయి. భారత్, పాకిస్తాన్ గ్రూప్ ఏలో ఉన్నాయి. దాయాది జట్లు ఇప్పటికే తమ జట్లను ప్రకటించాయి. 2 గ్రూపుల్లోని 3–3 జట్లు తమ జట్లను ప్రకటించాయి, మరో 2 జట్లు ఆటగాళ్ల జాబితా విడుదల చేయాల్సి ఉంది.

అయితే 6 జట్లలోని ఆటగాళ్ల వివరాలు ఇవి. ఆసియా కప్ 2025లో భాగంగా సెప్టెంబర్ 9 నుంచి 19 వరకు గ్రూప్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం 8 జట్ల మధ్య 12 లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని అన్ని జట్లతో ఒక్క మ్యాచ్ ఆడుతుంది. ఆ తర్వాత 2 గ్రూపుల నుంచి టాప్ 2 జట్లు సూపర్ ఫోర్‌కు చేరుకుంటాయి. మిగిలిన 4 జట్లు ఇంటిదారి పడతాయి. గ్రూప్ %ూా , దీ% ల నుండి మూడేసి జట్లు తమ ఆటగాళ్లను ప్రకటించాయి.

**గ్రూప్ ఏ జట్ల వివరాలు:**

భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, సంజూ శాంసన్ జితేశ్ శర్మ, అక్షర్ పటేల్, రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్.



పాకిస్తాన్ జట్టు: సల్మాన్ అలీ ఆగా (కెప్టెన్), ఫహీమ్ అష్రఫ్, అబ్రార్ అహ్మద్, ఫఖర్ జమాన్, హారిస్ రవూఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారిస్, సాహిబ్‌జాదా ఫర్హాన్, సయీమ్ అయూబ్, మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీం జూనియర్, సల్మాన్ మిర్జా, షాహీన్ అఫ్రిది, సుఫ్యాన్ మోకిమ్.

ఒమన్ జట్టు: జతిందర్ సింగ్ (కెప్టెన్), హమ్మద్ మిర్జా, సుఫ్యాన్ యూసుఫ్, ఆశిష్ ఒడెదేరా, వినాయక్ శుక్లా, ఆమిర్ కలీమ్, మహ్మద్ నదీమ్, సుఫియాన్ మహమూద్, ఆర్యన్ బిష్త్, హస్నైన్ అలీ షా, ఫైసల్ షా, మహ్మద్ ఇమ్రాన్, కరణ్ సోనవాలే, జిక్రియా ఇస్లాం, నదీమ్ ఖాన్, షకీల్ అహ్మద్, సమయ్ శ్రీవాస్తవ.

**గ్రూప్ బీ జట్ల వివరాలు:**

అఫ్ఘనిస్తాన్ జట్టు: రషీద్ ఖాన్ (కెప్టెన్), ఇబ్రహీం జద్రాన్, రెహ్మానుల్లా గుర్బాజ్, దర్విష్ రసూలి, సెడిఖుల్లా అటల్, కరీమ్ జనత్, మహ్మద్ నబీ, గుల్బదిన్ నైబ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, షరాఫుద్దీన్ అష్రఫ్, మహ్మద్ ఇషాక్, అల్లాహ్ గజన్‌ఫర్, నూర్ అహ్మద్, ఫరీద్ మాలిక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, నవీన్–ఉల్–హక్, ఫజల్‌హక్ ఫరూఖీ.

బంగ్లాదేశ్ జట్టు: లిటన్ దాస్ (కెప్టెన్), తంజీద్ హసన్, సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, జేకర్ అలీ అనిక్, పర్వేజ్ హుస్సేన్ ఇమోన్, షమీమ్ హుస్సేన్, ఖాజీ నూరుల్ హసన్ సోహన్, రిషద్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, మెహెదీ హసన్, తంజీమ్ హసన్ సాకిబ్, షోరుఫుల్ ఇస్లాం, షైఫ్ ఉద్దీన్, తస్కిన్ అహ్మద్.

హాంగ్‌కాంగ్ జట్టు: యాసిమ్ ముర్తజా (కెప్టెన్), బాబర్ హయాత్, నసరుల్లా రాణా, మార్టిన్ కోయెట్జీ, అన్షుమాన్ రాథ్, జీషన్ అలీ, నిజాకత్ ఖాన్ మహ్మద్, కల్హన్ మార్క్ చల్లా, ఆయుష్ ఆశిష్ శుక్లా, మహ్మద్ ఎజాజ్ ఖాన్, ఆదిల్ మహమూద్, హరూన్ మహ్మద్ అర్షద్, అలీ హసన్, షాహిద్ వాసిఫ్, అతిక్ ఉల్ రెహ్మాన్ ఇక్బాల్, కించిత్ షా, గజన్‌ఫర్ మహ్మద్, మహ్మద్ వహీద్, అనాస్ ఖాన్, ఎహ్సాన్ ఖాన్.

# టీమ్ఇండియా ఫ్యాన్స్‌కు బంపర్ ఆఫర్

## ఆసియా కప్ మ్యాచ్‌లకు 'ఫ్రీ ఎంట్రీ'

టీమ్ఇండియా ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్. 2025 హాకీ ఆసియా కప్




టోర్నమెంట్‌కు ఉచితంగా పాసులు పొందే అవకాశం దక్కనుంది. ఈ ప్రతిష్ఠాత్మకమైన టోర్నీకి ఈసారి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఆగస్టు 29న ప్రారంభం కానున్న టోర్నీ సెప్టెంబర్ 7న ఫైనల్ మ్యాచ్‌తో ముగుస్తుంది. ఈ మ్యాచ్‌లన్నీ బిహార్ వేదికగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టోర్నీకి అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పించాలని హాకీ ఇండియా నిర్ణయించింది. బిహార్‌లోని రాజ్‌గిర్ హాకీ స్టేడియంలో ఆసియా కప్ మ్యాచ్‌లు జరుగుతాయి. దేశంలో హాకీకి మరింత ప్రాధాన్యం కల్పించాలన్న ఉద్దేశంతో హాకీ ఇండియా ఫ్రీ ఎంట్రీ కల్పించనుంది. ఈ మేరకు అభిమానులు వెబ్‌సైట్ ద్వారా ఆసియా మ్యాచ్‌లకు ఉచిత పాసులు పొందవచ్చని హాకీ ఇండియా పత్రికా ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాసెస్ ముగిసిన తర్వాత, ఎంట్రీ లభించిన అభిమానులకు వర్చువల్ టికెట్ ఇవ్వనున్నట్లు పేర్కొంది. అభిమానులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రక్రియను అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. పురుషుల ఆసియా కప్ టోర్నీని రాజ్‌గిర్‌లో నిర్వహించడం భారత హాకీకి ఒక చరిత్రాత్మకం అని హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ తుర్కి అన్నారు. అలాగే ప్రతి అభిమాని ఈ జర్నీలో భాగం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కుటుంబాలు, విద్యార్థులు, యువ ఆటగాళ్లు ప్రపంచ స్థాయి హాకీని ప్రోత్సహించడానికే ఫ్రీ ఎంట్రీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ముఖ్య అదే అని చెప్పారు. అలాగే దేశంలో హాకీ క్రీడను ప్రోత్సహించడానికి తామెంతో కృషి చేస్తామని అన్నారు. ఇది ఒక ఆట మాత్రమే కాదని, ఇది ఒక క్రీడా సంబరం అని పేర్కొన్నారు. 2026 హాకీ వరల్డ్‌కప్ టోర్నమెంట్ కూడా క్వాలిఫయర్ రౌండ్‌లోనే జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆసియా కప్‌లో విజేతగా నిలిచిన జట్టుకు 2026 వరల్డ్‌కప్‌నకు నేరుగా అర్హత లభిస్తుంది. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించి పోటీలు నిర్వహిస్తారు .అయితే ఈ టోర్నీలో పాకిస్థాన్, ఒమన్ జట్లు కూడా పాల్గొనాల్సి ఉంది. అయితే ఇటీవల భారత్–పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల వల్ల పాకిస్థాన్ టోర్నీ నుంచి వైదొలిగింది. పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చి ఇక్కడ ఆడేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటికీ, పాక్ భద్రతా కారణాలు సాకుగా చూపించి టోర్నీ నుంచి స్వయంగా వైదొలిగింది. భారత్ వాళ్లను ఎప్పుడూ తిరస్కరించకపోయినా, పాకిస్థాన్ ఇలాంటి నిర్ణయం తీసుకుందని రీసెంట్‌గా హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ కుమార్ టిర్కీ తెలిపారు. ఆసియా కప్ కోసం 18 మంది సభ్యుల జట్టును భారత్ ప్రకటించింది. స్టార్ ప్లేయర్ హర్మన్‌ప్రీత్ సింగ్ జట్టుకు కెప్టెన్సీన్‌గా వ్యవహరించనున్నాడు.



# స్మరాన్ రవిచంద్రన్ పై కన్నేసిన కావ్యా మారన్

మహారాజా టీ20 లీగ్‌లో 22 ఏళ్ల స్మరాన్ రవిచంద్రన్ బ్యాటింగ్ చూస్తుంటే ముచ్చటేస్తుంది. ఆగస్టు 23న జరిగిన మ్యాచ్‌లో, స్మరాన్ రవిచంద్రన్ ప్రస్తుత మహారాజా టీ20 లీగ్ సీజన్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో అతను 52 బంతుల్లో బీభత్సం సృష్టించాడు. దీంతో జట్టు గెలవడమే కాకుండా లీగ్‌లో 4 రికార్డులు కూడా ప్రస్తుతానికి అతని పేరు మీద ఉన్నాయి.

ఆగస్టు 23న మహారాజా టీ20 లీగ్ 2025లో గుల్బర్గా మిస్టిక్స్ వర్సెస్ బెంగళూరు బ్లాస్టర్స్ మధ్య ఒక మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో, బెంగళూరు బ్లాస్టర్స్ ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 7 వికెట్లకు 164 పరుగులు చేసింది. ఇప్పుడు గుల్బర్గా మిస్టిక్స్ నిర్దేశించిన 165 పరుగుల లక్ష్యాన్ని 4 బంతుల ముందుగానే 4 వికెట్లు కోల్పోయి సాధించింది. అంటే, గుల్బర్గా మిస్టిక్స్ ఈ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. ఈ మ్యాచ్‌లో అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే స్మరాన్ రవిచంద్రన్ విధ్వంసక బ్యాటింగ్. ఈ సీజన్‌లో 22 ఏళ్ల స్మరాన్ చేసిన అతిపెద్ద ఇన్నింగ్స్. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే అతను ఔట్ కాలేదు. అంటే, అతను క్రీజులోకి అడుగుపెడితే, మ్యాచ్ గెలిచిన తర్వాతే తిరిగి పెవిలియన్ చేరాడు. స్మరాన్ రవిచంద్రన్ 52 బంతులు ఎదుర్కొని అజేయంగా 89 పరుగులు చేశాడు. 171 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో ఆడిన అతని ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. స్మరాన్ ఈ బ్యాటింగ్ కారణంగా, అతని జట్టు గుల్బర్గా మిస్టిక్స్ బెంగళూరు బ్లాస్టర్స్‌పై గెలవడమే కాకుండా, తన పేరు మీద 4 రికార్డులు కూడా సృష్టించాడు. 52 బంతుల్లో 89 పరుగులు చేసిన తర్వాత, స్మరాన్ రవిచంద్రన్ మహారాజా టీ20 లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచ్‌ల్లో 8 ఇన్నింగ్స్‌లలో అతను 391 పరుగులు చేశాడు. అదే సమయంలో సిక్సర్లు కొట్టే విషయంలో అతనికి దగ్గరగా ఎవరూ లేరు. అతను ఇప్పటివరకు 25 సిక్సర్లు కొట్టాడు. ప్రస్తుత మహారాజా టీ20 లీగ్ సీజన్‌లో 20 లేదా అంతకంటే ఎక్కువ సిక్సర్లు కొట్టిన ఏకైక బ్యాట్స్‌మన్ అతనే. దీంతో పాటు, అతని బ్యాటింగ్ సగటు 97.75 కూడా ప్రస్తుత మహారాజా టీ20 లీగ్ సీజన్‌లో అత్యధికం. ఇప్పటివరకు అత్యధికంగా ఐదుసార్లు యాభైకి పైగా స్కోర్లు చేసిన బ్యాట్స్‌మన్‌గా స్మరాన్ రవిచంద్రన్ నిలిచాడు.22 ఏళ్ల స్మరాన్ రవిచంద్రన్‌పైనే కావ్య మారన్ కూడా పందెం వేసింది. కావ్య మారన్ ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ప్రత్యామ్నాయ ఆటగాడిగా అతనిని అనుసంధానించింది. ఆడమ్ జంపా స్థానంలో అతన్ని తీసుకున్నారు. అయితే, ఫీల్డింగ్ ప్రాక్టీస్ సమయంలో స్మరాన్ రవిచంద్రన్ గాయపడ్డాడు. దీని కారణంగా అతను ఐపీఎల్ 2025 నుంచి బయటపడాల్సి వచ్చింది. ఆ తర్వాత హర్ష్ దుబేను అతని స్థానంలో నియమించింది.

# ఒక్కసారి కాదు, రెండుసార్లు భారత్‌ను చిత్తుగా ఓడిస్తాం

## పాకిస్తాన్ పేసర్ హారిస్ రవూఫ్ సంచలన ప్రకటన

హారిస్ రవూఫ్ పేరు వినగానే క్రికెట్ ఫ్యాన్స్‌కు గుర్తుకు వచ్చేది ఫాస్ట్ బౌలింగ్‌తో మైదానంలో అతను చేసే హల్చల్. 2025 ఆసియా కప్‌నకు ముందు భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే బిగ్ మ్యాచ్ కోసం ప్రపంచం అంతా ఎదురుచూస్తోన్న సమయంలో.. రవూఫ్ సంచలన ప్రకటన చేశాడు. దీంతో భారత్, పాక్ మ్యాచ్ ఉత్సాహాన్ని మరింత హీటెక్కించిందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు మాత్రం నెటిజన్లు తీవ్రంగా ఈ బౌలర్‌పై మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌కు ముందు, పాకిస్తాన్ పేసర్ హారిస్ రవూఫ్ మాటల యుద్ధానికి దిగాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో, ఆసియా కప్ సమయంలో భారత్‌పై పాకిస్తాన్ రెండు మ్యాచ్‌లలో (ఒకటి గ్రూప్ దశలో, మరొకటి నాకౌట్ దశలో)



ఆడగల అవకాశాల గురించి ఒక అభిమాని రవూఫ్‌ను అడిగాడు. ఏమాత్రం సంకోచించకుండా, అతను " రెండూ మావే, ఇన్షా అల్లాహ్" అని బదులిచ్చాడు. రవూఫ్ స్పందించిన తీరు చూస్తే, భారత్‌తో రెండు మ్యాచ్‌ల్లో తలపడితే మ్యాచ్‌ను సులభంగా గెలుస్తామని అతను భావిస్తున్నాడని స్పష్టంగా తెలుస్తుంది. కానీ చరిత్ర ఎవరికీ అందరికీ తెలిసిందే. గత కొన్ని పెద్ద టోర్నమెంట్లలో, పాకిస్తాన్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ప్రతి సందర్భంలోనూ జట్టు అవమానానికి గురైంది. ఇటువంటి పరిస్థితిలో, భారతదేశంపై హారిస్ రవూఫ్ ఆత్మవిశ్వాసం కాదు, హారిస్ రవూఫ్ ఆటతీరు ఫలితాన్ని నిర్ణయిస్తుంది. బంగ్లాదేశ్ జట్టుపై ఇటీవల నిరాశపరిచిన సిరీస్ ఓటమి తర్వాత ఈ టోర్నమెంట్‌లోకి పాక్ ప్రవేశిస్తోంది. దీని కారణంగా వారి నైతికత తక్కువగా ఉంది. మరోవైపు, భారత జట్టు శుభ్‌మాన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్ వంటి స్టార్లతో కూడిన బలమైన జట్టుతో వస్తోంది. ఇటువంటి పరిస్థితిలో, టీమ్ ఇండియాను ఓడించడం పాకిస్తాన్‌కు అంత సులభం కాదు. దీని కోసం వారికి మొత్తం జట్టు ఆటగాళ్ల నుంచి 100 శాతం ప్రయత్నాలు అవసరం. 2025 ఆసియా కప్ గ్రూప్ దశలో, భారతదేశం సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తన మొదటి మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న భారత్ వర్సెస్ పాకిస్తాన్ జట్లు, సెప్టెంబర్ 19న ఒమన్‌తో తలపడనున్నాయి. ప్రతి గ్రూప్ నుంచి 2 జట్లు సూపర్ 4 కి అర్హత సాధిస్తాయి. కాబట్టి భారత్ వర్సెస్ పాకిస్తాన్ మళ్ళీ ఆడటం చూసే అవకాశం ఉంది.

# ఇద్దరిని రిలీజ్ చేయనున్న బెంగళూరు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 18 ఛాంపియన్స్ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వచ్చే సీజన్‌కు ముందు తమ ఆటగాళ్లలో చాలా మందిని నిలుపుకోవడం ఖాయం. అయితే, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇద్దరు ఆటగాళ్లను నిలుపుకోలేకపోతుంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, ప్రత్యామ్నాయంగా వచ్చే ఆటగాళ్లను తదుపరి సీజన్ కోసం నిలుపుకోవచ్చు. అయితే, తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపికైన ఆటగాళ్లను జట్టులో నిలుపుకోలేరు. ఆర్‌సీబీ ఇద్దరు తాత్కాలిక ప్రత్యామ్నాయాలను తీసుకువచ్చింది. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ ముప్పు కారణంగా ఐపీఎల్ 2025 కొన్ని వారాల పాటు వాయిదా పడింది. ఫలితంగా, జాకబ్ బెథెల్, లుంగి న్గిడి ఫైనల్ మ్యాచ్‌లకు అందుబాటులో లేరు. ఇంతలో, ఆర్‌సీబీ ఇద్దరు తాత్కాలిక ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసింది. ఐపీఎల్‌లో చివరి రెండు మ్యాచ్‌లలో ఆర్‌సీబీ తరఫున ఆడిన జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్




ముజ్జరబానీని కూడా జట్టు నుంచి తొలగించనున్నారు. ఎందుకంటే, ముజ్జరబానీని తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపిక చేశారు. అతన్ని నిలుపుకోలేరు. స్వదేశానికి తిరిగి వచ్చిన జాకబ్ బెథెల్ స్థానంలో న్యూజిలాండ్ వికెట్ కీపర్ టిమ్ సీఫెర్ట్‌ను ఆర్‌సీబీ ఎంపిక చేసింది. అయితే, తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపికైన సీఫెర్ట్‌ను జట్టులో నిలుపుకోలేరు. అందువల్ల, ఆర్‌సీబీ వచ్చే సీజన్‌కు బ్లెస్సింగ్ ముజారబాని, టిమ్ సీఫెర్ట్‌లను నిలుపుకోలేకపోతుంది.



## 'మాస్ జాతర' చిత్రం వాయిదా

కాస్త ఆలస్యమైనా అసలుసిసలైన మాస్ పండుగను థియేటర్లలో తీసుకొస్తామని నిర్మాతలు హామీ

మాస్ మహారాజా రవితేజ అభిమానులతో పాటు, సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మాస్ జతర' చిత్రం ఆగస్టు 27వ తేదీన థియేటర్లలో విడుదల కావాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఇటీవల పరిశ్రమ వ్యాప్తంగా జరిగిన సమ్మెలు మరియు కీలకమైన కంటెంట్ పూర్తి చేయడంలో ఊహించని జాప్యం కారణంగా.. సినిమాను అనుకున్న తేదీకి సకాలంలో సిద్ధం చేయలేకపోయామని నిర్మాతలు అధికారికంగా తెలిపారు. కంగారుగా సినిమాని విడుదల చేయడం కంటే.. కాస్త సమయం తీసుకొని అత్యుత్తమ చిత్రంగా మలిచి, ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మాతలు స్పష్టం చేశారు. మాస్ జతార చిత్రాన్ని అసలైన పండుగ సినిమాగా తీర్చిదిద్దడానికి ప్రతి విభాగం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని, ప్రస్తుతం చిత్రానికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని నిర్మాతలు తెలిపారు. కొత్త విడుదల తేదీ ఇంకా ఖరారు కానప్పటికీ, త్వరలోనే ప్రకటన వస్తుందని పేర్కొన్నారు. అభిమానులు నిరీక్షణకు బహుమానంగా త్వరలో ఆశ్చర్యకర కంటెంట్ రాబోతుందని నిర్మాతలు హామీ ఇచ్చారు.

# 'త్రిబాణధారి బార్బరిక్' చిత్రం ఏ ఒక్కరినీ నిరాశపర్చదు

### నటుడు వశిష్ట ఎన్ సింహా

వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో విజయ్ పాల్ రెడ్డి అడిదల నిర్మించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. ఈ మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సత్య రాజ్, వశిష్ట ఎన్ సింహా, ఉదయ భాను, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్, మేఘన వంటి వారు కీలక పాత్రలను పోషించారు. ఈ మూవీని ఆగస్ట్ 29న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో విడుదల చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ అందరిలోనూ అంచనాలు పెంచేశాయి. ఇక విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో నటుడు వశిష్ట ఎన్ సింహా ఈ మూవీ విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే..

**'త్రిబాణధారి బార్బరిక్' కథ మీ వద్దకు ఎలా వచ్చింది? ఈ ప్రయాణం ఎలా మొదలైంది?**

ఓ క్యాస్టింగ్ డైరెక్టర్ వల్ల మోహన్ గారు నాకు ఈ కథను వినిపించారు. ఏవమ్ షూటింగ్‌లో ఉన్నప్పుడు మోహన్ గారు, నరేంద్ర గారు ఈ పాయింట్‌ను చెప్పారు. సోషియో, థ్రిల్లర్ అని చెప్పి ఈ టైటిల్‌ను చెప్పారు. త్రిబాణధారి బార్బరిక్ అనే టైటిల్ చెప్పినప్పుడు చాలా కొత్తగా అనిపించింది. ఈ పాత్ర గురించి బయట చాలా మందికి తెలియదు. టైటిల్ చెప్పిన వెంటనే కథను వినాలని అనిపించింది. నరేషన్ చేసిన దాని కంటే విజువల్‌గా అద్భుతంగా వచ్చింది.

**'త్రిబాణధారి బార్బరిక్' స్క్రిప్ట్‌లో కొత్తగా ఉండే అంశాలు ఏంటి?**

త్రిబాణధారి బార్బరిక్ కథ మన చుట్టూనే జరుగుతున్నట్టుగా అనిపిస్తుంది. ప్రతీ పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. ప్రతీ పాత్రతో అందరూ కనెక్ట్ అవుతారు. ఇప్పటి వరకు నేను నెగెటివ్ రోల్స్ పోషించాను. కానీ ఇందులో నా కారెక్టర్ సరి కొత్తగా ఉంటుంది. ఈ సమాజాన్ని ప్రతిబింబించేలా మా చిత్రం, నా పాత్ర ఉంటుంది. ఇందులోని స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉంటుంది.

**'త్రిబాణధారి బార్బరిక్' చిత్రంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

మిడిల్ క్లాస్‌కు చెందిన ఓ అబ్బాయి పాత్రను పోషించాను. పెద్ద కలలతో ఉండే ఈ వ్యక్తి ఏం చేస్తాడు? అన్నది చాలా బాగా చూపించారు. బార్బరిక్ కథలో నా ట్రాక్ చాలా కొత్తగా ఉంటుంది. ఇందులోని ప్రతీ పాత్రకు బార్బరికుడి థీమ్‌కు లింక్ ఉంటుంది. త్రిబాణంలో ఎవరు ఏ బాణం అనేది సినిమా చూస్తేనే తెలుస్తుంది. ఈ చిత్రంలో బార్బరికుడు కనిపించడు.. అతని శక్తిని చూస్తారు.

**'త్రిబాణధారి బార్బరిక్' చిత్రంలోని ఇతర పాత్రల గురించి చెప్పండి?**

జవాబుదారితనం, బాధ్యతల గురించి ఈ చిత్రంలో చక్కగా చూపించారు. ఇందులోని ప్రతీ పాత్రకు చాలా డెప్త్, ఇంపార్టెన్స్ ఉంటుంది. సత్య రాజ్ గారు, ఉదయ భాను గారు, క్రాంతి కిరణ్, నా పాత్ర, సాంచీ రాయ్ ఇలా అన్ని కారెక్టర్స్ చక్కగా కుదిరాయి. సత్య రాజ్ గారు ఇప్పటికే 170కి పైగా సినిమాలు చేశారు. శ్యామ్ కతు అనే పాత్రలో ఆయన చాలా అద్భుతంగా నటించారు. మనకి కూడా ఇలాంటి ఓ తాత ఉంటే బాగుండని అనిపిస్తుంది. ఉదయ భాను గారు చాలా ఏళ్ల తరువాత ఓ శక్తివంతమైన పాత్రను పోషించారు. సత్యం రాజేష్ గారు, సాంచీ రాయ్, క్రాంతి కిరణ్, మేఘన ఇలా అందరి పాత్రలు ఆకట్టుకుంటాయి.



**'త్రిబాణధారి బార్బరిక్' చిత్రంతో ఏం చెప్పబోతున్నారు?**

మైథలాజికల్ పాత్రలతో సినిమాలు ఇప్పుడు ఎక్కువగా వస్తున్నాయి. ఇదొక ట్రెండ్‌లా మారింది. ఇప్పుడు మేం 'బార్బరిక్' పాత్రతో వచ్చాం. ఇలాంటి మైథలాజికల్ పాత్రలతో సినిమాలు ఇంకా వస్తే చాలా మంచిది. వీరందరి గురించి మన ముందు తరాలు తెలుసుకోవాలి. అయితే మా మూవీ పూర్తిగా మైథలాజికల్ జానర్‌లో ఉండదు. బార్బరికుడు, అతని శక్తిని ఈ తరానికి మేం చెప్పే ప్రయత్నం చేశాం. బార్బరికుడు చుట్టూకథను రాసుకోలేదు. బార్బరికుడు థీమ్ నుంచి తీసుకుని కథను అల్లుకున్నారు. ఇది నార్త్, సౌత్ అని కాకుండా ప్రతీ మనిషికి కనెక్ట్ అయ్యే ఎమోషన్స్‌తో తీశాం. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా బార్బరిక్ చిత్రం ఉంటుంది.

**మొదటి చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగు పెడుతున్న నిర్మాత విజయ్ పాల్ రెడ్డి గారి గురించి చెప్పండి?**

విజయ్ పాల్ రెడ్డి గారు వానరా సెల్యూలాయిడ్ మీద మంచి కంటెంట్ చిత్రాలను తీయాలని ఫిక్స్ అయ్యారు. ఇందులో భాగంగా 'బార్బరిక్' మొదటి చిత్రం. ఇలాంటి మంచి కంటెంట్ బేస్డ్ చిత్రాలను మరెన్నో తీయాలని కోరుకుంటున్నాను. ఆయనకు సినిమా పట్ల ఎంతో ప్యాషన్ ఉంది.

**దర్శకుడు మోహన్ గారితో పని చేసిన ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?**

మోహన్ గారు ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారు. చాలా టైం తీసుకుని కథను రాసుకున్నారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా మూవీని చిత్రీకరించారు. ఆయనకు మంచి భవిష్యత్తు ఉంటుంది.

**'త్రిబాణధారి బార్బరిక్' చిత్రీకరణలో ఛాలెంజింగ్‌గా అనిపించిన విషయాలు ఏంటి?**

'బార్బరిక్' మూవీ షూటింగ్‌లో ప్రతీ రోజూ ఛాలెంజింగ్‌గా అనిపించేది. చాలా వరకు నైట్ షూట్స్, రెయిన్ షాట్స్ ఉంటాయి. ఈ క్రమంలో దర్శకుడు, కెమెరామెన్ చాలా కష్టపడ్డారు. ప్రతీ చిన్న డీటైలింగ్‌ను వదిలి పెట్టేవారు కాదు. అలా చాలా సార్లు ఎన్నో టేక్స్ చేసేవాళ్లం.

**'త్రిబాణధారి బార్బరిక్' ఎందుకు చూడాలంటే.. సమాధానం ఏం చెబుతారు?**

సమాజంలో రకరకాల ఘటనలు జరుగుతున్నాయి. అలాంటి ఘటనలు ఎందుకు జరుగుతున్నాయి? అనే వాటికి సమాధానాలు దొరకవు. కానీ మా బార్బరిక్ మూవీ వాటికి సమాధానాలు చెబుతుంది. ఓ మంచి సందేశాన్ని ఇస్తూ తీసిన మా చిత్రం ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఆడియెన్స్‌ని ఎక్కడా నిరాశ పర్చదని కచ్చితంగా చెప్పగలను.

# ఘనంగా "మిస్టర్ రాము" మూవీ ఆడియో రిలీజ్ ఈవెంట్

బొంత రాము హీరోగా నటిస్తున్న సినిమా "మిస్టర్ రాము". ఈ చిత్రంలో అజయ్ ఘోష్ విలన్ గా నటిస్తున్నారు. జబర్దస్త్ అప్పారావు మరో కీ రోల్ పోషించారు. ఈ చిత్రాన్ని రేణుక దేవి ఫిలింస్ బ్యానర్ పై బొంత రాము నిర్మించారు. అజయ్ కౌండిన్య దర్శకత్వం వహించారు. త్వరలో "మిస్టర్ రాము" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

నటుడు జబర్దస్త్ అప్పారావు మాట్లాడుతూ – మిస్టర్ రాము సినిమా ఆడియో ఫంక్షన్ కు వచ్చిన మీ అందరికీ థాంక్స్.



ఆడియో రిలీజ్ ఈవెంట్ కి ఇంతమంది వచ్చారంటే మీరంతా సినిమాను తప్పకుండా సక్సెస్ చేస్తారని తెలుస్తోంది. డైరెక్టర్ అజయ్ కౌండిన్య నాకు బాగా పరిచయం. ఈ చిత్రంలో మంచి రోల్ చేసే అవకాశం ఇచ్చారు. మిస్టర్ రాము చిత్రంలో అజయ్ ఘోష్ గారు ఇంపార్టెంట్ క్యారెక్టర్ లో నటించారు. ఈ సినిమాకు హృదయ్ ముగ్దల్ సూపర్ హిట్ మ్యూజిక్ అందించారు. చరణ్ కెమెరా పనితనం కూడా హైలైట్ అవుతుంది. మిస్టర్ రాము చిత్రాన్ని మీరంతా ఆదరించాలని కోరుకుంటున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్, హీరో బొంత రాము మాట్లాడుతూ – నాకు హీరోగా నటించాలని కల ఉండేది. దర్శకుడు అజయ్ కౌండిన్య నాకు ఈ సబ్జెక్ట్ చెప్పినప్పుడు కథ నచ్చి తప్పకుండా చేద్దామని ముందుకు వచ్చాను. ఈ చిత్రంలో ఆటో డ్రైవర్ రోల్ లో నటించాను. మిస్టర్ రాము తో పాటు నేను, డైరెక్టర్ అజయ్ కౌండిన్య కాంబినేషన్ లో మరో 9 చిత్రాలు చేయబోతున్నాం. మొత్తం మా కాంబినేషన్ లో 10 సినిమాలు రాబోతున్నాయి. మిస్టర్ రాము సినిమా రిలీజైన వెంటనే మా కొత్త సినిమాను ప్రకటిస్తాం. మాకు సపోర్ట్ చేస్తున్న నా స్నేహితులు, సన్నిహితులు అందరికీ థాంక్స్. అన్నారు.

దర్శకుడు అజయ్ కౌండిన్య మాట్లాడుతూ – మిస్టర్ రాము సినిమాను మెసేజ్, ఎంటర్ టైన్ మెంట్ అంశాలు కలిపి రూపొందించాం. మా ప్రొడ్యూసర్ రాము ఈ చిత్రంలో హీరోగానూ నటించారు. ఆటో డ్రైవర్ క్యారెక్టర్ లో ఆయన నటన ఆకట్టుకుంటుంది. పుష్ప సినిమా విలన్ అజయ్ ఘోష్ గారు మా మీద అభిమానంతో ఈ చిత్రంలో విలన్ గా నటించారు. అలాగే జబర్దస్త్ అప్పారావు గారు అడిగిన వెంటనే నటించేందుకు ఒప్పుకున్నారు. ఆస్పత్రిలో చిన్నపిల్లల కిడ్నాప్స్ నేపథ్యంగా ఈ చిత్రాన్ని రూపొందించాం. ఈ సినిమా రూపకల్పన సమయంలో హీరో, ప్రొడ్యూసర్ రాము దగ్గర నుంచి ఎంతో సపోర్ట్ లభించింది. నేను చిత్ర పరిశ్రమలో ఎన్నో ఇబ్బందులు పడి నిలబడ్డాను. చిన్న చిత్రాలకు ఇండస్ట్రీ నుంచి ఎలాంటి సపోర్ట్ ఉండటం లేదు. చిన్న చిత్రాలు కూడా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాలి. అలా పేరు తెచ్చుకునే సినిమాల్లో దర్శకుడిగా నా మూవీస్ కూడా ఉండాలని కోరుకుంటున్నా. అన్నారు.

నటి అవంతిక మాట్లాడుతూ – మిస్టర్ రాము సినిమాలో నేను ఓ స్పెషల్ సాంగ్ చేశాను. ఈ చిత్రంలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. నేను చేసిన స్పెషల్ సాంగ్ కి థియేటర్ లో మంచి రెస్పాన్స్ వస్తుందని ఆశిస్తున్నా. అన్నారు.

హీరోయిన్ సంధ్య మాట్లాడుతూ – మిస్టర్ రాము సినిమాలో డైరెక్టర్ అజయ్ గారు నాకు హీరోయిన్ గా అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉంది. నేను ఎలాంటి క్యారెక్టర్ చేయాలని ఆశించానో అలాంటి మంచి క్యారెక్టర్ ఈ చిత్రంలో నాకు దక్కింది. మా  మిస్టర్ రాము మూవీని మీరంతా ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు

మ్యూజిక్ డైరెక్టర్ హృదయ్ ముగ్దల్ మాట్లాడుతూ – మిస్టర్ రాము చిత్రంలో సాంగ్స్ కంపోజ్ చేయడమే కాదు పాటలు కూడా రాశాను. మీకు పాటలు బాగా నచ్చాయని ఆశిస్తున్నా. పాయ పాయ అనే సాంగ్ హైదరాబాద్ వాసులకు బాగా నచ్చుతుంది. ఈ సినిమా పాటలతో పాటు మూవీని కూడా సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

# 'మటన్ సూప్' మూవీ విజయవంతం అవ్వాలని ఆ పరమేశ్వరుడ్ని ప్రార్థిస్తున్నాను

### 'హర హర శంకర' సాంగ్ రిలీజ్ ఈవెంట్‌లో ప్రముఖ నటుడు తనికెళ్ళ భరణి

రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు



(BVC) బ్యానర్లపై రమణ్, వర్షా విశ్వనాథ్ హీరో హీరోయిన్లుగా రామచంద్ర వట్టికూటి తెరకెక్కించిన చిత్రం 'మటన్ సూప్'. 'విట్‌నెస్ ది రియల్ క్రైమ్' ట్యాగ్ లైన్. మల్లిఖార్జున ఎలికా (గోపాల్), అరుణ్ చంద్ర వట్టికూటి, రామకృష్ణ సనపల నిర్మాతలుగా రానున్న ఈ నూతన చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్, మోషన్ పోస్టర్‌ను సీనియర్ నిర్మాత కె.ఎస్.రామ ◌ారావు ఇటీవలె విడుదల చేయడం, సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడం అందరికీ తెలిసిందే. ఇక మంగళవారం నాడు (ఆగస్ట్ 26) 'మటన్ సూప్' నుంచి 'హర హర శంకర' సాంగ్‌ను ప్రముఖ నటుడు తనికెళ్ళ భరణి గారు విడుదల చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో ..

ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ .. 'ఆ విఘ్నేశ్వరుడి దయతో ఏ విఘ్నాలు లేకుండా 'మటన్ సూప్'చిత్రం పెద్ద విజయం సాధించాలి. ప్రస్తుతం ఇండస్ట్రీలోకి కొత్త రక్తం వస్తోంది. నలభై ఏళ్లుగా ఈ ఇండస్ట్రీలో ఉన్నాను. ఓ సినిమా తీయాలంటే ఎంత కష్టపడాల్సి వస్తుందో నాకు తెలుసు. ఈ మూవీ తీసిన వారి, చూసిన వారి జీవితాలు మారిపోవాలి. 'హర హర శంకర' పాటలో సమాజంలో జరుగుతున్న ఘోరాల్ని చూపించారు. 'మటన్ సూప్' టీం పడిన కష్టానికి తగ్గ ప్రతిఫలం రావాలి. ఈ మూవీ విజయవంతం అవ్వాలని ఆ పరమేశ్వరుడ్ని ప్రార్థిస్తున్నాను' అని అన్నారు.

రామచంద్ర వట్టికూటి మాట్లాడుతూ .. 'మా 'మటన్ సూప్' చిత్రంలోని 'హర హర శంకర' పాటను రిలీజ్ చేసిన తనికెళ్ల భరణి గారికి ధన్యవాదాలు. నాకు ఈ ప్రయాణంలో తోడుగా నిలిచిన మల్లిఖార్జున ఎలికా (గోపాల్), అరుణ్ చంద్ర వట్టికూటి, రామకృష్ణ సనపల గారికి థాంక్స్. నన్ను ముందుండి నడిపిస్తున్న మా పర్వతనేని రాంబాబు గారికి ధన్యవాదాలు. అడిగిన వెంటనే సాయం చేసిన శివ గారికి థాంక్స్. త్వరలోనే మా చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్లు ఇస్తాం. సెప్టెంబర్‌లో మూవీని విడుదల చేసేదుకు ప్రయత్నిస్తున్నామ'ని అన్నారు.

నిర్మాత మల్లిఖార్జున ఎలికా (గోపాల్) మాట్లాడుతూ .. 'తనికెళ్ల భరణి గారు మా పాటను లాంచ్ చేయడం ఆనందంగా ఉంది. ఆయన రావడంతో మాకు స్వయంగా ఆ శివుడే వచ్చినట్టుగా అనిపిస్తోంది. ఇక్కడే మేం విజయం సాధించినట్టుగా అనిపిస్తోంది' అని అన్నారు.

నిర్మాత అరుణ్ చంద్ర వట్టికూటి మాట్లాడుతూ .. 'తనికెళ్ల భరణి గారు రావడమే మా మొదటి విజయం. మా తమ్ముడు రామచంద్రను ఇలా చూస్తుంటే ఆనందంగా ఉంది. 'మటన్ సూప్' చిత్రాన్ని పెద్ద హిట్ చేయాలి' అని అన్నారు.

నిర్మాత రామకృష్ణ సనపల మాట్లాడుతూ .. 'మా పాటను రిలీజ్ చేసిన తనికెళ్ల భరణి గారికి థాంక్స్. సినిమాల్లో చూస్తూ పెరిగిన నేను ఈ రోజు ఇలా ఆయన పక్కన నిల్చోవడం అదృష్టంగా భావిస్తున్నాను. మా కోసం ఆ శివుడే తరలి వచ్చినట్టుగా అనిపిస్తోంది' అని అన్నారు.

శివ మల్లాల మాట్లాడుతూ .. ''హర హర శంకర' అనగానే అందరికీ తనికెళ్ల భరణి గారు గుర్తుకు వస్తున్నారు. 'మటన్ సూప్' చిత్రం కోసం ఆయన రావడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

హీరో రమణ్ మాట్లాడుతూ .. ''మా పాటను విడుదల చేసిన తనికెళ్ల భరణి గారికి థాంక్స్. మేమంతా ఎంతో కష్టపడి ఈ మూవీని తీశాం. ప్రతీ సీన్ జీవితంలో జరిగినట్టుగానే అనిపిస్తుంది. ఈ పాటను వింటుంటూ నాకు కన్నీళ్లు వస్తాయి. ఈ మూవీని అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

నటి సునీత మనోహర్ మాట్లాడుతూ .. ''మటన్ సూప్' మూవీని ఎంతో కష్టపడి చేశాం. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ మూవీ చాలా పెద్ద సక్సెస్ కానుంది' అని అన్నారు.

నటుడు గోవింద్ మాట్లాడుతూ.. 'మటన్ సూప్ సినిమాకి పని చేయడం ఆనందంగా ఉంది. హర హర శంకర పాటను రిలీజ్ చేసిన తనికెళ్ళ భరణి గారికి ధన్యవాదాలు' అని అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు, లైన్ ప్రొడ్యూసర్ కొమ్మా రామ కృష్ణ, ఎడిటర్ లోకేష్ కడలి, నటుడు గోవింద్ రాజ్ నీరుడి తదితరులు పాల్గొని తనికెళ్ల భరణి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. వినాయక చవితి సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మట్టి వినాయకుడి విగ్రహాన్ని అందించారు.

# "బ్రహ్మాండ" చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్...

### మొట్ట మొదటిసారి గా ఒగ్గు కళాకారుల నేపథ్యం లో తెరకెక్కిన సినిమా

ప్రస్తుతం తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో ఆధ్యాత్మిక కథలకు కూడా మంచి ఆదరణ లభిస్తుంది. ఒకవైపు పెద్ద సినిమాలు ఎలా అయితే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొస్తున్నాయో, మరోవైపు చిన్న సినిమాలు చాలామంది హృదయాలను తాకుతున్నాయి. ఇక ప్రస్తుతం రాబోతున్న సినిమాలలో బ్రహ్మాండ సినిమా ఒకటి. ఈ సినిమా శుక్రవారం రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సినిమాలో నటి ఆమని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. నటి ఆమని మాట్లాడుతూ.. బ్రహ్మాండ మూవీ తెలుగు ప్రేక్షకులకి ఓ కొత్త అనుభూతి అనుభూతిని ఇస్తుంది అని తెలిపారు. అలానే ఈ సినిమా గురించి మరిన్ని విషయాలను చెప్పారు నటి ఆమని. ఇంత మంచి సినిమా సినిమా డైరెక్ట్ చేసిన రాంబాబు గారు మన మధ్య లేకపోవడం బాధకారం. హీరో బన్నీ రాజు మాట్లాడుతూ.. ఈ సినిమాలో నాది అద్భుతమైన పాత్ర. సినిమా నా కెరీర్‌లో గుర్తుండిపోతుంది. ఈ సినిమాను శుక్రవారం రిలీజ్ చేయబోతున్నాం. అందరూ చూసి ఆదరించండి. ముఖ్యంగా క్లైమాక్స్ ని మిస్ చేయకండి. అద్భుతమైన అనుభూతిని పొందుతారు. నిర్మాత దాసరి సురేష్ మాట్లాడుతూ... నిర్మాత దాసరి సురేష్ మాట్లాడుతూ స్క్రిప్ట్ దశలో మేము అనుకున్నది అనుకున్నట్టుగా .. అంతకుమించి చిత్రీకరించా చిత్రీకరించాం. మా డైరెక్టర్ ఇప్పుడు మా మధ్య లేకపోవడం బాధకరం. ముఖ్యంగా ఆమని గారు బలగం జయరాం గారు కొమురక్క గార్ల సహకారం మేము మరవలేము అని చెప్పారు .



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756